ఉ చి త ము!
1945-46 క్యాలండర్
మరియు 1945 ఇండియన్ పెన్ మూవల్, హ్రాండర్డు న్యూట్రా ఆవరణముల నిచ్చిన క్యాలండరునకో ఉచితము. 4 పాన్సీగాలు, బొంబాయి బ్యాషన్ రెండు ఉంగరములు, ఒక జత చెవుల పోగులు. ఒక లాకెట్టు, యీ కన్సెషన్ తీసికొనేవారు పంచే వ్రాసికొనువారికి పంపబడును.
KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

3/6503

ఆంధ్రపత్రిక.

బహుమతి రు. 1,000
నిలిచిన ఋతుస్రావము
"మెనో లైఫ్ పిల్సు" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో వచ్చునట్లు చేయును. వెల రు 5/8 "మెనోస్ లైఫ్ స్పెషల్" ఋతుస్రావమును వెంటనే చేయుచు శక్తికలది. వెల రు. 12/4/- గ్యారంటీ. "గర్భనిరోధమునకు సంపా" 5 సం॥ తాత్కాలిక గర్భ నిరోధమునకు గ్యారంటీ. వెల రు 5/4 నిరంతర గర్భనిరోధ మునకు రు 10/4/- నిలిచిన నుణములేదని నిరూపించు వారికి రూ. 1,000 బహుమతి. 3 (2-30)
KAVIRAJ L. SIGHA (A. P. M.)
GAWALMANDI, LAHORE.

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | WEDNESDAY. 8th August, 1945. | No. 109. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

యుద్ధాలను ముగించివేయగల కొత్త బాంబు

ఆరు సంవత్సరముల కృషిఫలితం

జపాన్ పైప్రయోగించడానికి మిత్రనాయకుల నిర్ణయం

బ్రిటిష్, అమెరికన్ శాస్త్రజ్ఞుల మహత్తర పరిశోధన

లండన్, ఆగస్టు 7: జపాన్ యుద్ధములో ఒక నూతన పరిణామము ఏర్పడినది. మిత్రరాజ్యాల శాస్త్రజ్ఞులు ఒక క్రొత్తరకము బాంబును తయారు చేసినారు. దీనిని "ఏటమ్ బాంబ్" అని అంటున్నారు. ఈ వర్తమానం నిన్నటి రోజున మొదటిదఫా బయటపడినది.

బ్రిటిష్ ప్రధానమంత్రి పదవినుండి విరమించుకపూర్వమె చర్చిల్ ఇందును గురించి ఒక ప్రకటన తయారుచేసినారు. ఆ ప్రకటన నిన్న బ్రిటిషుప్రధాని కార్యాలయమునుంచీ, అమెరికన్ అధ్యక్షుని కార్యాలయమునుంచీ ఏకకాలములో వెలువడింది.

ఈ క్రొత్త బాంబును జపాన్ పై ధారాళముగా ప్రయోగింప మిత్రనాయకులు సంకల్పించినారు. జులై 16 వ తేదీన ఈ బాంబును న్యూ మెక్సికో ఎడారి నగరములో ప్రయోగించి ఫలితములను ప్రత్యక్షంగా మిత్ర అధికారులు చూసినారు. అప్పుడు బాంబు ప్రయోగస్థలమునకు 250 మైళ్ల దూరములో ఉన్న భవనములు సైతము ఊగిసలాడిపోయినవి. విపరీతమైన మోత బయలుదేరినది. మిట్టమధ్యాహ్నపు సూర్యునికంటే ఎన్నోరెట్లు ప్రకాశించిన అగ్నిముద్ద బయలుదేరి ఆకాశంవైపుకు ఎగరడము చాలామంది చూచినారు.

ఆ నాడుచుట ఈ బాంబుపరీక్ష జరిగినట్లు నిన్న అమెరికను యుద్ధకార్యాలయం వారు ప్రకటించినారు. యుద్ధగమనాన్ని మార్చివేయగలదనీ, అసలు యుద్ధాలనే నివారించగలదనీ అమెరికను యుద్ధకార్యాలయం ఈ బాంబును గురించి చెబుతూ ఉంది.

1939 నుంచీ ఈ బాంబును తయారు చేయడానికి జరిగిన ప్రయత్నములను చర్చిలు తన ప్రకటనలో పొందుపరచినాడు.

ప్రఖ్యాత శాస్త్రజ్ఞుల కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడినది. నోబెల్ బహుమతి పొందిన సర్ జార్జి థామ్సన్ ఈ కమిటీకి అధ్యక్షులు. బ్రిటను, అమెరికాల శాస్త్రజ్ఞులు స్వేచ్ఛగా ఒకరిభావాలను ఒకరికి తెలుపుకున్నారు. 1941 వేసవికి వీరికృషి ఒక దారికి వచ్చింది. యుద్ధము పూర్తిఅయ్యేలోపున ఈ "అణువుల బాంబు" తయారు అయ్యే అవకాశం ఉందని కమిటీ అధ్యక్షులు సర్ జార్జి థామ్సన్ గారు తెలిసినారు.

ఒక ప్రత్యేక పరిశోధకసంఘం స్థాపించబడింది. డక్లుయు. ఎ. వాకన్ గారు ఈ కమిటీకి అధ్యక్షులుగా పనిచేసినారు.

(2 వ పేజీ చూడుడు)

భారతదేశమునకు కేంద్రప్రభుత్వము

వీలుకాదని ఆగాఖాన్ అభిప్రాయము

లారెంకోమార్క్వెస్ ఆగస్టు 6: భారతదేశములో కేంద్ర ప్రభుత్వస్థాపనము వీలుకాకపోవచ్చునను భీతియును ద. ఆఫ్రికా యూనియనుకు వెళ్లుచు లారెంకో మార్క్వెసుకువచ్చిన ఆగాఖానుగారు వెలిబుచ్చిరి. 'బ్రిటిషు ఇండియాలోని వివిధ ప్రాంతములు గత 150 సం॥ములలో' బ్రిటిషువారి విజయములవల్ల ఏకముచేయబడినవని జ్ఞాపకముంచుకొనవలెను. వానిలో ఒండొంటికి చారిత్రకములకు భేదములు, భాష జాతికి సంబంధించిన భేదములు యెన్నేనికలవు. ఇట్టి ప్రాంతములను ఒక కామన్ వెల్తులోనికి తెచ్చుట సులభము. వానికొక కేంద్ర ప్రభుత్వ మేర్పరుచుట సాధ్యముకాదేమో యని భయమందుచున్నాను' అని ఆగాఖానుగారనిరి.

ప్రపంచ శాంతి సాధ్యమగునా యనియనగా, వారిట్లు చెప్పిరి: ఐరోపా, ఆసియా, ద. అమెరికా, తరువాత ఆఫ్రికాలలో వివిధ ఆర్థిక ఖండములను కొన్ని కామన్ ఫెడరేషనులలోనికి తీసికొనివారవలెను. అమెరికాలో యిప్పుడున్నట్లుగా ఒక ప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు జనమూ, సరుకులను, ద్రవ్యమును స్వేచ్ఛగా వెళ్లనివ్వవలెను. ఇది వీలైనయెడల ప్రపంచములో స్థిరమైనశాంతి యేర్పడునని నేను నమ్ముచున్నాను. ఇది సాధ్యముకానియెడల, జీవికకు ముఖ్యముగా కావలసిన పదార్థములు లభించుట కష్టమగుటచే, వివిధ దేశములకు సంఘర్షణలు, శత్రుత్వము, యుద్ధములజరుగు అవకాశముండును.

"భారతరాజ్యాంగ సమస్య స్థిరపరిష్కారమే కావాలి"

బొంబయిలో లీగ్ అధ్యక్షుని ప్రసంగం

గాంధిజీ, కాంగ్రెస్ నాయకుల దూషణ

బొంబాయి, ఆగస్టు 6: అయిరోపా ఖండంలో యుద్ధం పూర్తియగుటవల్లను జపానుతో యుద్ధము ముగియనున్నదికనుకను ఇప్పుడు భారతదేశ రాజ్యాంగ సమస్యను పరిష్కరించు నిమిత్తమై తాత్కాలిక నిర్ణయములు చేయుటకంటె, స్థిరమైన వ్యవహార పరిష్కారము చేయుటయే ఉత్తమము అని నేడు బొంబాయిలో జిన్నాగారికి ద్రవ్యనిధిని సమర్పించుటకొరకై సమావేశపరచబడిన సభలో ఉపన్యసిస్తూ జిన్నాగారు అన్నారు.

సిమ్లాసభనుగూర్చి విమర్శిస్తూ జిన్నాగారిలా అన్నారు. దేశంలోని ఒక పెద్ద పార్టీ తాలూకు నాయకుడుగా గాంధీజీ సిమ్లాకు ఎందుకు వచ్చినట్లుగా భావించాలి? వచ్చినవాడు సభా సమావేశానికి ఎందుకు హాజరుకాలేదు? అందుకు కారణము స్పష్టంగానే కన్పిస్తోంది. ఆయన వెనుకఉండి నాటకమాడించుటకోసం వచ్చాడు. ఆయన కాంగ్రెసు వర్కింగు కమిటీకి సలహాదారుగా మాత్రమేగాక, వైస్రాయికికూడా సలహాదారుగాను తద్వారా బ్రిటిషువారికిన్ని సలహాదారుగాను వ్యవహరించారు. కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశాలు ఉదయం సాయంకాలం జరుగుతూనే ఉన్నాయి. ఆ సమావేశాలకు అంతరాత్మలాగున ఆయనప్రబోధిస్తూ పనిచేస్తూనేఉన్నాడు. కాని, ఆయనకు వీలైనప్పుడు, "నేను ఎవరితరఫునా మాట్లాడగలవాడను కాను" అంటాడు. ఆయన కాంగ్రెసులో నాలుగణాలచందాయిచ్చే మెంబరుకూడాకాడు. కేవలం వ్యక్తిగతమైన సొంత స్వతంత్రాభిప్రాయములను మాత్రమే తెలియజేస్తున్నానని అంటాడు. ఏదైనా రాజ్యాంగ సమస్యను పరిష్కరించాలంటే అన్నంతినడం మానివేసి ఉపవాసాలు చేస్తాడు. తన వ్యక్తిత్వమును అహమును శూన్యమెంచి అంతరాత్మతో సంప్రతిస్తాడు కాని, తనకు సందర్భాలు అనుకూలిస్తే కాంగ్రెసుకు తానే సర్వాధికారనియంతనంటాడు. తాను, భారతదేశాని కంతటికీ ప్రతినిధినంటాడు. ఈ గాంధీజీ చాలా అగమ్యగోచరమైన వ్యక్తి. అటువంటివానితో మనమెట్లా వ్యవహార పరిష్కారం చేసుకోగలము? ముసల్మానుల పేరులను ముస్లింలీగుయేరులను కాంగ్రెసుకు అమితమైన ద్వేషంగాఉంది. అందువల్ల కాంగ్రెసుపార్టీవారు రెండుసంకల్పములను సాధించాలని అందుకోసం ఎంతపనిఅయినా చేస్తున్నారు. మొదటి సంకల్పం ఏమిటంటే, ముస్లింలీగును తలయెత్తుకోకుండా చెయ్యాలనిన్ని ముస్లింలీగును నిరుత్సాహపరచవలెననిన్ని వారి సంకల్పము. మనము ఎట్లాగైనా లొంగిపోయేటట్లు చేయుటకొరకై అనేకవిధాల ఒత్తిడి కల్పించి మనలను బెదరగొట్టుచున్నారు. రెండవసంకల్పం ఏమిటంటే, ముస్లింలీగుకు లెక్కలోనికి తీసికొనకుండా దానిని నిర్లక్ష్యంగా త్రోసివేసి వ్యవహార కాండసాగించవలెనని ప్రయత్నిస్తున్నారు. అందుకొరకై తమ కాంగ్రెసు ధర్మసిద్ధాంతమునుకూడా విడనాడుకొని స్వధర్మమును పైప్రవర్తించారు.

2 వ పేజీ చూడుడు

ఇండియన్ బ్యాంకింగ్ భవిష్యత్తు

సర్ సి. డి. దేశముఖ్ అభిప్రాయం

ఢిల్లీ, ఆగస్టు 6: యుద్ధానంతరం భారతదేశ ఆర్థికస్థితి అభివృద్ధికి దేశంలోని బ్యాంకులు విశేషంగా తోడ్పడగలవనే విశ్వాసమును ఇండియా రిజర్వుబ్యాంకు గవర్నరు సర్ సి. డి. దేశముఖ్ గారు ఈ వారే బ్యాంకి వార్షికసమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రకటించారు. యుద్ధకాలంలో పరిశ్రమలు అభివృద్ధిఅయి తద్వారా దేశంలోని బ్యాంకులలో డబ్బు ఎక్కువగా చేరియున్నందున యుద్ధానంతరం యీధనమంతా వ్యాపారాభివృద్ధికి పనికివచ్చునని వారు చెప్పారు. విదేశాలనుండి యంత్రసామగ్రి మున్నగు యితర సామానులను భారతదేశానికి రప్పించుకోటానికి వలయు స్టర్లింగు నిలవలు ఉన్నవా అనే సంగతిని భారత పారిశ్రామికులు ముందుగా తెలుసుకొని వ్యవహరించడం మంచిదని వారును హెచ్చరించారు. బ్రిటెన్ ఉడ్సు ఒడంబడిక భారతదేశానికి ఉపయుక్తముగా నుండకలదనీ కొద్ది మార్పులతో దానిని అంగీకరించడం మంచిదనీ సర్ దేశముఖ్ గారు అన్నారు.

తరువాత రిజర్వు బ్యాంకి ఆయవ్యయ పట్టికను వివరిస్తూ 1944-45 సంవత్సరంలో ఆదాయం 16675000 రూపాయలు వ్యయం1782500 రూపాయలుగా లెక్కతేలినదనీఅంతకుముందు సంవత్సరకంటె యీసంవత్సరం ఆదాయం రు 4670900 హెచ్చిందనీ వారు తెలిపారు.(అ. ప్రె.)

జాతీయ సప్తాహం

బందరులో నిషేధం

బందరు, ఆగస్టు 7: కాంగ్రెసు ప్రచారార్థము జరిగే సభలను, ఇతర ఆర్భాటాలను నిషేధిస్తూ లోగడనే జిల్లామేజిస్ట్రేటు డిఫెన్సరూలు 56 ప్రకారం జారీచేసిన ఉత్తర్వులు ఆగస్టు 9 నుంచి జరగబోయే జాతీయవారానికి వర్తించునని స్థానికాధికారులు నేడు టమాటమాసేసి చాటించినారు.

భారత సమస్యా పరిష్కారాని కొక సూచన

లండన్, ఆగస్టు 6: భారత సమస్యా పరిష్కారానికి బ్రిటను చెయ్యవలసిన సహాయాన్ని గూర్చి భారత కార్యాలయమాజీ ప్రచారోద్యోగి వైస్రాయికు లేఖ వ్రాస్తూ, రాజ్యాంగ నిర్మాణ సభా నిర్మాణానికి తోడ్పడాలనీ, భారత జ్యూరిస్టుల సంఘాల నియమించాలనీ, భారత సంస్కరణల శాఖను బలపరచాలనీ, బ్రిటిషు సంస్కరణల శాఖను పునరుద్ధరించాలనీ, కోరుకున్నారు. బ్రిటిషు నేతల ఉద్యమాలను అణచివేయు కార్యాలయానికి శాస్త్రిని తోడ్పడ వర్చునన్నాడు.

పూచీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము 1910)
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు.

కపటవిప్లవం: ఫ్రాంకోపన్నాగం?

తన ప్రభుత్వంపై తానే తిరుగుబాటు లేవదీయాలని ఆలోచిస్తున్నాడట!

లండన్, ఆగస్టు 6: స్పెయినులో తన ప్రభుత్వంపై తానే ఒక రకమైన బూటకపు విప్లవాన్ని లేవదీయడానికి జనరలు ఫ్రాంకో ఒక పన్నాగం పన్నుతున్నాడని ఇండియన్ యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు. ఈ విప్లవం పలితంగా, రాజరికవాదుల మిలిటరీ బలానికీ, మతవర్గాలకు స్పెయినులో అధికారం సంక్రమింప జేయాలని ఫ్రాంకో ఉద్దేశం.

పోట్స్డాం సమావేశంలో నాయకత్రయం తన పరిపాలనపై విసిరిన ఖండన పరంపరకు ఈవిధంగా ఫ్రాంకో విరుగుడు ఆలోచిస్తున్నాడు. తాను ఈపద్ధతిని అనుసరించి నట్లయితే, వాస్తవ రిపబ్లికన్‌వర్గాలను తలఎత్తకుండా చేయడానికి వీలవుతుందనీ, ప్రజాశక్తిని అణగదొక్కవచ్చుననీ జనరల్ ఫ్రాంకో అభిప్రాయం.

అనేకమంది స్పానిష్ సైన్యాధికారులు, రాజరికవాదులు, తదితర అనుకూలురు గతవారం సమావేశమై, కల్లబొల్లి విప్లవానికి వ్యూహరచన చేసినట్లు కూడా తెలుస్తున్నది.

"వేవెల్ లండన్ పోవచ్చు; ఇండియాకు బ్రిటిష్ రాయబారం రావచ్చు"

ఢిల్లీలో బాధ్యతాయుతవర్గాల సూచన

కొత్తపద్ధతిలో భారతసమస్యా పరిష్కారానికై సమాలోచన?

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 6: వైస్రాయి వేవెల్ లండన్ వెళ్లవచ్చునని, భారతదేశానికి బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారవర్గం ఒకటి రావచ్చునని అక్కడ బాధ్యతాయుత వర్గాలవారు యథేచ్ఛగా అనుకుంటున్నారు. వివిధపక్షాలకూ చెందిన బ్రిటిష్ పార్లమెంటరీ రాయబారవర్గం భారతదేశానికి వచ్చి, పరిస్థితులను ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవడం అవసరమేనని చాలామంది అభిప్రాయ పడుతున్నారు. 18 సంవత్సరాలక్రితం—1927—భారతదేశానికి ఇదేవిధంగా ఒక బ్రిటిష్ రాయబారవర్గం ఆనాటి ప్రభుత్వం తరఫున వచ్చింది. దాన్నే "సైమన్ కమీషన్" అన్నారు.

ఇప్పుడు కొత్తగా రాబోతున్న పార్లమెంటరీ రాయబారవర్గం భారతసమస్య నిజపరిస్థితులను స్వయంగా చూసి తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ పార్లమెంటరీ రాయబారవర్గం రావడం ఎంత ముఖ్యమైన విషయమో, లార్డ్ వేవెల్ ఇంగ్లండు వెళ్లడం కూడా అంతే ముఖ్యమైన విషయం.

(బ్రిటనులో కాన్సర్వేటివ్ ప్రభుత్వం మారిపోయి కొత్తప్రభుత్వం ఏర్పడేసమయంలో, భారత సమస్యనుగురించి చర్చించడానికి వైస్రాయి వేవెల్ తిరిగి లండన్ వెళ్లవచ్చునని "ఆంధ్రపత్రిక" ఢిల్లీ విలేఖరి పంపిన వార్తను జూలై 23 వ తేదీనే ప్రకటించాము)

ఏ దృక్పథంనుంచి చూచినప్పటికీ వేవెల్‌స్థితి ఈనాడు మహాసంక్లిష్టంలో వున్నది. మాజీప్రధాని చర్చిల్‌కు ఇతడు ఇష్టుడే అయినప్పటికీ, లార్డు వేవెల్ ఇటు కాంగ్రెస్‌వారి మన్ననకు, అటు ముస్లింలీగువారి మన్ననకు పాత్రుడైనాడు. ఆయన అగ్రవర్ణంకింద జరిగిన సిమ్లా సమావేశమే ఇందుకు కారణం. సిమ్లాసభ పూర్తిత్రాగానే, వైస్రాయి వివిధరాష్ట్రాల గవర్నర్లనూ న్యూఢిల్లీకి పిలిపించుకొని వారి అభిప్రాయాలు తెలుసుకున్నాడు. ఈ పరిస్థితులన్నిటినీ బట్టి చూచినట్లయితే, వైస్రాయి వేవెల్ లండన్ వెళ్లి భారత సమస్యను కొత్త పద్ధతిలో పరిష్కరించే విషయమై కార్మిక ప్రభుత్వంతో సంప్రతించే అవకాశంలేదని ఎవరూ చెప్పలేరు. ఏతే, ఈ కొత్త పద్ధతి ఏదైవుంటుందో ఊహించడం కష్టసాధ్యమైన విషయం.

సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఈ కొత్తసంధా ఏ విధంగావుండేది మెత్తంమీద సూచనప్రాయంగా తెలియజేశాడనే అనుకోవచ్చు. నీళ్ళు కాలానికి ఉపయుక్తమైన శాశ్వతపరిష్కారమే కావాలని రాజాజీ గారు తెలియజేశారు.

(2 వ పేజీ చూడుడు)

రష్యా అంటే టర్కీకి భయం?

ఇస్తాంబుల్‌లో ఆకాశదీపాల హడావిడి!

(యునైటెడ్ ప్రెస్)

లండన్, ఆగస్టు 6: "న్యూస్ ఆఫ్ ది వరల్డ్" ప్రత్యేక విలేఖరి రిచర్డ్ విండ్‌హాం టర్కీనుంచి ఇలా తెలియజేస్తున్నారు:

టర్కిష్ నగరమైన ఇస్తాంబుల్ వాతావరణంలో ఒక విధమైన ఖంగారు, అలజడి రగిలిస్తున్నవి. యూరప్ యుద్ధం సమాప్తమై ఇప్పటికి దాదాపు మూడునెలలు నిండినవికదా, ఇస్తాంబుల్‌నగర గగనవీథులలో ఇంకా సర్చిలైట్లను వేయవలసిన అగత్యం ఏమివచ్చింది? కేవలం భయోత్పాతమే. ఈ సర్చిలైట్ల హడావిడికి కారణమేమి? భయమే కారణమైతే టర్కీవారు ఎవరినిచూసి ఇలా భయపడుతున్నట్లు? ఇందుకు సమాధానం ఒకటే; రష్యానుచూసి టర్కీ భయపడుతున్నది."

కార్మిక ప్రభుత్వం

శంకరరావుదేవ్‌గారి అభిప్రాయం

సాంగ్లి, ఆగస్టు 6: తిలక్ మందిరంలో జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శంకరరావుదేవ్ గారు ఇంగ్లండులో కార్మిక ప్రభుత్వం ఏర్పడడం భారతదేశం ఎన్నదగిన విషయమేనని తెలియజేశారు. "మనం క్రమమైన కట్టుబాటుతో మెలగి బలంగా వుండే పక్షంలో మాత్రమే అక్కడ ఇంగ్లండులో ఏ ప్రభుత్వమైనప్పటికీ ఉపయోగకారి కాగలము. కాంగ్రెసు ప్రజాస్వామ్యసంస్థ కాబట్టి దేశంలో ఎన్నికలు జరిగితే హర్షిస్తుంది. ఎన్నికలలో మనం గెలవమన్నది తథ్యమే. ఏకోవిధంగా దేశం సుందరంగ వేయడానికి వీలైతేనే తప్ప, ఎన్నికలు జరిపి ప్రయోజనమేమిటి?

మహారాష్ట్రంలో కాంగ్రెస్ కార్యక్రమాన్ని మీనిస్తూ, సభ్యుల సంఖ్యను ఎక్కువతనికి బలపరచడానికీ, క్రమపద్ధతిని నడవడానికి త్వరలో ఏర్పాట్లు జరగగలవన్నాము. ఇందునిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తారట.

బ్యాంకులాయుత సంపూర్ణ స్వదేశీపాలనే సంస్థానాల సమ్యుక్తస్థానమనికూడా శంకరరావుదేవ్ గారు తెలియజేశారు.

లార్డ్స్ సభ్యత్వానికి లార్డెన్స్ అయిష్టత

కార్మికప్రభుత్వ సంకల్పం

[గ్లోబ్ ఏజెన్సీ]

లండన్, ఆగస్టు 6: ఇండియా వ్యవహారాలను తక్షణమే అధినివేశ కార్యాలయానికి మార్చడానికి అనేక కారణాలవల్ల నిశ్చేష్టపోతున్నదని బ్రిటిష్ మంత్రివర్గం ప్రధాని అట్లీ జర్మనీనుంచి తిరిగివచ్చిన తర్వాత నిర్ణయించింది. ఈ వార్తను గ్లోబ్ న్యూస్ ఏజెన్సీ రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు.

లార్డ్స్‌సభలో కార్మికమంత్రివర్గ బలాన్ని ఎక్కువచేయడం ఈకారణాలలో ఒకటి. లార్డ్స్‌సభలో స్థానాలు సృష్టించడానికి అర్హులైన అభ్యర్థులు కనిపించకపోవడం మరొక కారణం.

లార్డ్సుసభలో సభ్యత్వాన్ని పొందే పరతుపై తాత్కాలికంగా ఇండియా కార్యదర్శిపదవిని స్వీకరించ వలసిందని పెథిక్ లారెన్సును కోరారు.

లార్డ్సు సభ్యత్వపరతుపు పెథిక్ లారెన్సు మొదట అయిష్టతను కనబరిచినట్లే తెలుస్తున్నది. కాని, తర్వాత ఒప్పుకోవడము, అతడిపేరునుచక్రవర్తికిపంపడమూజరిగింది.

పర్యవసానంగా ఇండియా కార్యాలయాన్ని అధినివేశశాఖకు కలపాలన్నదే కార్మిక ప్రభుత్వంవారి సంకల్పం. ఈ రెంటినీ కలిపివేస్తుకు ఇప్పుడు అధినివేశ శాఖామంత్రిస్థానే కొత్త నియామకం జరిగినా జరగవచ్చు.

భారత స్వాతంత్ర్యం: లారెన్స్ సానుభూతి

లండన్, ఆగస్టు 5: ప్రపంచ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులకు ఇండియాలీగ్ (లండన్) సన్మానం జరిపినప్పుడు పెథిక్ లారెన్స్ భారతసమస్య గురించి ప్రసంగించాడు. ఇండియా మంత్రి కావడానికి పూర్వం అదే ఆశతో ఆశుకు ప్రసంగం. ఆ సన్మానంలో కమ్యూన్, అమెరికన్ ప్రతినిధులు, తదితర ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరైనారు. ఆ సందర్భంలో ప్రసంగించాలని పెథిక్‌లారెన్స్ ఉద్దేశించలేదు. కాని, మిగతావారందరూ మాట్లాడవలసిందని కోరారు. భారతదేశ స్వాతంత్ర్య స్థాపన జరిగి తీరవలసిందేనని అంతాన్ని కాను పూర్తిగా బలపరుస్తున్నట్లు పెథిక్‌లారెన్స్ అప్పుడు తెలియజేశారు.

భారతదేశ మనిషోధ్యమం ఎడల పెథిక్ లారెన్స్ గతికి సంపూర్ణ సానుభూతి వున్నది.

అంగ్లో ఈజిప్షియన్ మైత్రిఒడంబడిక

సవరించుకోటానికి ప్రయత్నం

కైరో, ఆగస్టు 6: 1936 సంవత్సరములో ఈజిప్టు బ్రిటను జేశాలు వ్రాసుకొన్న మైత్రి ఒడంబడికను తిరిగి సవరించి వ్రాసుకొనేందుకు బ్రిటిషు ప్రభుత్వంతో రాయబారం జరుపు తనకు అధికారం యివ్వాలని ఈజిప్టు ప్రధాని నొక్రాషి పాషా యీ రాత్రి ఈజిప్టు పెనేటు సభలో కోరాడు. బ్రిటను ఈజిప్టుమధ్య సుహృద్భావం, మిత్రత్వం కలిగియున్నందున ఒడంబడికను సవరించుకోడం కష్టం కాదని అతడు చెప్పాడు. అట్టి రాయబారాలకు యిది తగిన తరుణమే యని బ్రిటనుకూడా భావించగలదని యేమా విశ్వాసం. ఈ యుద్ధంలో ఈజిప్టు ప్రజాస్వామ్యాల పక్షమున నొసగిన సహాయమును మిత్రమండలి విశేషంగా మెచ్చుకొన్నది. అట్టిదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యమును ప్రసాదించి విదేశీయ సేనలను అక్కడనుండి ఉపసంహరించడం కంటే వేరే సత్కార్యంలేదు. ఈజిప్టు స్వాతంత్ర్యవాంఛ సిద్ధింపచేయుటకు ఈజిప్టు ప్రభుత్వం పట్టుదలతో యత్నించగలదనియు ఆ ఉద్దేశ్యంతోనే యిప్పుడు ఆంగ్లో ఈజిప్షియన్ ఒడంబడికను సవరించుకో దలచుచున్నదనియు ప్రధాని నుడివెను.

(రాయిటరు)

"సత్యార్థ ప్రకాశ"పై నిషేధం తొలగదట

కరాచీ, ఆగస్టు 5: "సత్యార్థప్రకాశ"పై నిషేధాజ్ఞను తొలగించవలసిందని దేశంలోవున్న ఆర్యసమాజ వర్గాలవారందరూ సింధు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకున్నారు.

సింధు మంత్రివర్గం ఏకగ్రీవంగా ఒక నిర్ణయానికివస్తేనే తప్ప, ఈ నిషేధాజ్ఞ తొలగిపోదని అధికారవర్గాలలో విచారించగా తెలుస్తున్నది.

గంటల పంచాంగం

పార్థివ సం॥ శ్రావణ శు॥ ప్రథమ
1945 సం॥ ఆగస్టు 8 బుధవారం
బు॥ సు-ప్ర తె 6-11 ఆశ్రే రా 9-39
వర్జ్యం ప 10-5 మొ 11-44 కు.
శు॥ ద్వితీయ ఆగస్టు 9 గురువారం
సు॥ ద్వితీయ పూర్తి మఖ రా 10-49 వర్జ్యం
ప 10-12 మొ 11-53.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ బ॥ ప్రథమ
బుధవారము

లీగ్ నాయకుడు

అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షులు మహమ్మదాలీ జిన్నాగారి "ఆత్మస్తుతి, పరనింద"లకు ఒక పరిమితి అంటూ ఉన్నట్టు కనిపించదు. పత్రికలకిచ్చే ప్రకటనలలో గాని, బహిరంగసభలలో గావించే ఉపన్యాసములలో గాని కాంగ్రెస్‌నూ, గాంధిజీని నిందింపని సందర్భములేదు. బ్రిటిష్ ప్రభుత్వము తన పాకిస్థాన్ సిద్ధాంతమును అంగీకరింపలేదని జిన్నాగారు కాంగ్రెస్‌నూ, గాంధిజీని ఈనాటికీ దూషించుచునే ఉన్నారు. తమ వాదము సహేతుకమైనది అవునా కాదా అనే జిజ్ఞాస వారికి ఎన్నడూ కలుగదు. తప్పొప్పులతో నిమిత్తములేకనే ముందు తమ సిద్ధాంతమును అంగీకరించి అపైన ఇతర విషయముల ప్రస్తావించమంటారు. తమ కోరిక లేమో తమకే తెలియదు. ప్రత్యర్థులందరూ ఏది అవునంటారో తెలుసుకొని అప్పుడు తాము కాదనడము వీరికి పరిపాటి అయినది. గత ఆరు సంవత్సరముల భారతరాజకీయచరిత్ర పరిశీలనవలన ఇది ఋజువైనది. ఇటీవలి నిదర్శనము సిమ్లా సభ.

కాంగ్రెస్ అధ్యక్షులకును, రాజప్రతినిధికినీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు వెలువడనందున జిన్నాగారికి అతి క్లిష్టస్థితి ఏర్పడినది. అఖిల ప్రపంచమూ సిమ్లా సభ విఫలముకావడానికి ముస్లింలీగ్ అధ్యక్షుని మకుటతనమే అని నిర్ణయించినది. తప్పు ఎల్లకాలము ఇతరులపై వేయుటకు అలవాటుపడిన జిన్నాగారికి ఈ పరిస్థితులు దుర్భరముగా నుండుట సహజమే. సిమ్లాసభా వైఫల్య బాధ్యతను, రాజప్రతినిధి మీద వేయుటకు సాహసములేక, తనదేనని అంగీకరించుటకు ధైర్యములేక, కాంగ్రెస్‌మీద వేయుటకు దాఖలాలు వెదకుచున్నారు. ఆజాద్ - వేవెల్ లేఖలు ప్రచురణ ఈ అన్వేషణకార్యమున తమకు తోడ్పడగలదని ఆశించినారు. ఆ లేఖలు వెలువడనందున లీగ్ అధ్యక్షునికి తీరని ఆశాభంగము కలిగినది. తత్ఫలితమె మొన్నటి బొంబయి ప్రసంగము.

తాత్కాలిక పరిష్కారములకు పాకులాడక, భారత రాజకీయ సమస్య శాశ్వత పరిష్కారమునకు యత్నించవలసిందని సలహాఇస్తూ ముస్లింలీగ్ అధ్యక్షులు జిన్నాగారు తిరిగి గాంధిజీనీ, కాంగ్రెస్‌నూ దూషించినారు. గుర్తింపబడిన పక్షముల నాయకులలో ఒకరుగా గాంధిగారు సిమ్లాకు ఎందుకు రావాలి? వచ్చిన తరువాత సభకు ఎందుకు హాజరు కాకపోవాలి? ఈ రెండుప్రశ్నలూ జిన్నాగారిని జూన్ 25 నుండి కలతపెడుతూనే ఉన్నవి! గాంధీ సభకు హాజరు కాకపోవడము వలన సభ ప్రతిష్ఠకే దెబ్బ తినిపోయిందనీ, ఆజాద్‌కు బదులు గాంధిజీయే హాజరై వుంటే సభ సఫలమై ఉండేదే అనీ లీగ్ ప్రముఖులే కొందరిదివరకు ప్రకటించి ఉన్నారు.

తను కాంగ్రెస్ తరఫున సిమ్లా సభలో పాల్గొన అనర్హుడనని గాంధిజీ ప్రప్రథమముననే స్పష్టముచేసియుండెను. రాష్ట్రపతే కాంగ్రెస్‌ప్రతినిధియనికూడా రాజప్రతినిధికి తెలిపియుండెను. పరిస్థితులను గ్రహించియూ రాజప్రతినిధి గాంధిజీని సమావేశమునకు హాజరు కావలసినదని కోరియుండెను. జిన్నాగారినాడు, పూర్వాపరములు తెలిసి కూడా, గాంధిజీ ఒక రాజకీయపక్ష ప్రతినిధిగా వెళ్లినారని ప్రకటించినా, వారి అనుయాయులు ఆ ప్రకటనలు కూడా విశ్వసింపజాలరు. సత్యమును దాచి, కేవలము అభూతకల్పనలమీద ముస్లిం ప్రజానీకమును కాంగ్రెస్‌కు ఎదురుగ సంఘటిత పరచగలమని జిన్నాగారు తలంచిన వాస్తవిక జగత్తును వదలి ఆకాశవీధులలో విహరించుచున్నారనకతప్పదు.

కాంగ్రెస్ నాయకులు సంపూర్ణ స్వాతంత్ర్యము క్విట్ ఇండియా కేకలువేసి విసిగి, వేసారి పరాజయము పొంది, సిమ్లాలో వేవెలు పాదముల పడినారని జిన్నాగారు నిందించుచున్నారు. "లీగ్‌ను వదలి కేంద్ర ప్రభుత్వమునుఏర్పరచవలసిందని వేవెల్‌ను ఒత్తిడిచేసినారు. వైస్రాయి సదభిప్రాయమును పొందవలెనని లీగ్‌ను అవమానించినారు...ఈ ప్రయత్నములన్నీ విఫలమైనవి. ఇప్పుడు వీరందరు వేవెలు మాట తప్పినాడంటున్నారు. ముస్లిం లీగ్‌ను వదలి కార్యవర్గం ఏర్పాటుచేసెదనని వేవెలు అభయం ఇచ్చినాడని నేను నమ్మను. ఒకవేళ ఆయన ఇచ్చినా అది సంభవంకాదు." అని జిన్నాగారు ప్రకటించుచున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఆసరాకు సహాయమునకు ఎవరు తాపత్రయపడుతూ ఉన్నదీ చరిత్రే నిర్ణయించి వేసినది. లీగ్‌ను వదలి కార్యవర్గ నిర్మాణముకొనసాగించవలసినదని కాంగ్రెస్ కోరినందుకు తప్పు పడుతున్న జిన్నాగారు ఆగస్టు 1940 లో ఏమి చేసినారో ఒక్కసారి జ్ఞాపకము చేసుకోవడము మంచిది. కాంగ్రెస్‌ను వదలి తామే కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని అప్పటి రాజప్రతినిధికి తెలిపియుండలేదా? అప్పుడు కేవలము తన లీగ్‌సభ్యులనే పెట్టుకొని కార్యవర్గాన్ని ఏర్పాటు చేయ సిద్ధపడియుండలేదా? ఇతర అల్పసంఖ్యాకవర్గముల గురించి గానీ, హిందువుల గురించి గాని వీరేమైనా ఆలోచించినారా? "అధికసంఖ్యాకుల నియంతృత్వాన్ని" నిరసించిన జిన్నాగారు "అల్పసంఖ్యాకుల నియంతృత్వాన్ని" నెలకొల్ప నుద్యమించలేదా? ఇట్టి స్థితిలో కాంగ్రెస్ హిందూరాజ్యస్థాపనకు ప్రయత్నిస్తున్నదనడంలో అర్థం ఏమైనా ఉన్నదా?

జిన్నాగారి పిడివాదములో ఈనాడు కొత్తగా వచ్చినది ఏమీ లేదు. భారతస్వాతంత్ర్య సమస్య పరిష్కారము కావాలి అంటే, పాకిస్థాన్‌సమస్య పరిష్కారం కావాలనీ, పాకిస్థాన్ కోర్కె న్యాయమైనదీ, ధర్మమైనదీ కనుక తాము ఈ కోరికను సడలుకోబోనడము లేదు జిన్నాగారు ఉద్ఘాటించినారు. లీగ్ ప్రాతినిధ్యమును శంకించేవారందరికీ ఎన్నికలలో గట్టి విజయముండబోదని జవాబు చెప్పాలనీ ఎన్నికలకు విరివిగా డబ్బు కావాలనీ, అందుకు ముస్లింలు అందరూ సహాయ పడాలనీ కోరినారు. రోజు రోజుకూ క్షీణించుతూ ఉన్న అంగబలాన్ని అర్థబలంతో పొంద సాధ్యముకాదని జిన్నాగారు గుర్తించలేదు.

లీగ్ పేరు మార్మోగిపోతూ ఉందనీ, రానున్న ఎన్నికలలో లీగ్ అభ్యర్థులకు అఖండవిజయం సమకూరుతుందనీ జిన్నాగారు ఆశించుటలో తప్పు ఏమీ లేదు. కాని దేశాభివృద్ధిని స్వాతంత్ర్య సంపాదనమును అరికట్టు జిన్నాగారి వాదమును ముస్లిం ప్రజ ఆమోదించునా అనే సందేహమునకు ఆధారములు లేకపోలేదు. ముస్లింలంతప్రతిఘాతశక్తి అని నిర్ణయించుటకు ఇంకనూ దాఖలాలు కావలసియున్నవి.

శాంతికి భంగం కలుగు ననుభయంఅర్థవిరహితము

పంజాబు అధికారుల వైఖరి : అజాద్ తీవ్రనిరసనము

గుల్మార్గ్, ఆగస్టు 6: కాంగ్రెస్ అధ్యక్షులు మౌలానా ఆజాద్ గారు గుల్మార్గులో కొయ్యతో నిర్మింపబడిన తన కుటీరమునందు అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక ప్రతినిధితో రెండుగంటలు ముచ్చటించుచు సహాయోద్యమగాంధి అరెస్టు, ఆయనను పంజాబు అధికారులు చూచిన విధము విషయమై తనకును పంజాబుప్రధాని మాలిక్ ఖిజర్ హయత్ ఖానుగారికిని పంపిన లేఖలను బయటబెట్టిరి. ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ గారు అటక్ జిల్లాలోనికి ప్రవేశించినయెడల శాంతికి భంగము కలుగునని అధికారులు భయభ్రాంతులగుట కేవలము అర్థవిరహితమని వారు చెప్పిరి. 'మారిన ప్రస్తుత పరిస్థితులలో పైతము అధికారు లిట్టి వైఖరినే అవలంబించిన యెడల యిట్టి ప్రవర్తనమును సహించుటకు బదులు బహిరంగముగా ప్రతిఘటించుటయే ఆత్మగౌరవము కల ప్రతివాని యొక్క విధియై యుండును' అని మౌలానాగారనిరి.

కాంగ్రెసు మహాసభాధ్యక్షు లిట్లు చెప్పిరి : అటక్‌లో ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానుగారు అరెస్టయిన సంగతి తెలియగానే స్థితిగతులను తెలిసికొనగోరుచు నేను పంజాబు ప్రధానికి తంతివార్త సంపితిని. మరునాడు నేను కలకత్తానంకి బయలు దేరితిని. కలకత్తాలో నుండగా నాకు సమాధానము రాకపోవుటచే గుల్మార్గునుండి వారికి మరియొక తంతివార్త పంపితిని. ఆగస్టు 5 తేదీన నాకు ఈక్రింది సమాధానం చేరియుండెను : ఇదివరకు మీరు పంపిన తంతికి సమాధానం జులై 28 తేదీన కలకత్తా పంపియుంటిమి. ఆసమాధాన మిట్లున్నది : "ఖాన్ అబ్దుల్ గఫూరుఖానుగారు అరెస్టులో లేరు. ఆయన అజ్ఞాతత్వాన్ని చేరినాడు. పంజాబు ప్రభుత్వమువారు ఆయనపై యెట్టి ఉత్తరువు జారీచేసి యుండలేదు. స్థానికాధికారుల నివేదికకై యెదురు చూచుచున్నాము. శాంతికి భంగము కలుగునని భయమందుటచే జిల్లాఅధికారులు ఉత్తరువులు జారీ జేసిరని దరిమిలాను మేముంటిమి. ఇంకను జరుగుచున్న విచారణలో అటక్ జిల్లా అధికారుల అంత్య నివేదికకై యింకను యెదురుచూచుచున్నాము. (అ. ప్రె)

బట్టలకొరత తొలగించుటకు వడుకుడు

అహమ్మదాబాదు, ఆగస్టు 6: 22 మహిళా సంఘములవారు నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులగు సర్దార్ పటేల్ గారికి ఆహ్వానపత్రములు సమర్పించిరి. ఈ ఆహ్వానపత్రములకు సమాధానమొసంగుచు, కాంగ్రెస్ ప్రారంభించిన అన్ని ఉద్యమములయందును, ముఖ్యముగా కట్టకడపటి పోరాటమునందును స్త్రీలు తమ విధ్యుక్తమును నిర్వర్తించినందులకు సర్దార్ పటేలు గారు వారి నెంతయు అభినందించిరి. స్త్రీలు చేసిన ధైర్య సాహసములతో పనిచేయుటవల్లనే బాంబే లీస త్యాగ్రహము జయప్రదమయ్యెననిరి. ఇప్పుడు బట్టలకొరత విశేషముగాకలదు. బట్టలు లేకపోవుటచేత కొంతమంది స్త్రీలు ఆత్మహత్య గూడ చేసికొనిరి. కనుక బట్టల కొరతను తొలగించుటకు తీరిక సమయములో నూలు వడకవలసినదని అని సర్దార్ గారు స్త్రీలను కోరెను.

నేటిరాత్రి సర్దార్ పటేల్ గారు గుజరాత్ మెయిలులో బొంబాయికి బయలు దేరి వెళ్లిరి. ఆయనను సాగనంపుటకు చాలమంది స్టేషనులో సమావేశమైరి. పంజేళ్ళు సంగవలసినవని పట్టుబట్టిరి. ఈ 5 రోజులలో తాను చెప్పినదానిని అనుసరించవలసినదని వారిని సర్దార్ గారు కోరిరి.

అట్లీ నియామకాల అంతర్యం

జాగ్రతగా ఆలోచించి చేసినవేనట

[యునైటెడ్ ప్రెస్]

లండన్, ఆగస్టు 5: "ఏది భద్రమైన పద్ధతో జాగ్రతగా ఆలోచించుకొనే బ్రిటిషు ప్రధాని అట్లీ తన మంత్రివర్గ నియామకాలను పూర్తిచేశాడు. "కొత్త మంత్రివర్గ సభ్యుల నియమనకాన్ని గురించి ఇక్కడ సాధారణంగా అందరూ చెలిబుచ్చుతున్న అభిప్రాయమిదే. ఈనియామకాలు శాశ్వతమైనవి కావనీ, కేవలము తాత్కాలికమైన వేననీ లాబీవర్గాలభావన. అట్లీ తన మంత్రివర్గంలో వృద్ధ రాజకీయ వేత్తలకు స్థానం ఇచ్చాడంటే, తన కొత్త మంత్రివర్గం బాధ్యతతో పనిచేయగలదని అమెరికాకు నచ్చచెప్పడానికేనని కార్మిక ప్రభుత్వంతో సన్నిహిత సంబంధం వున్న రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. "బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండు"ను సామాజిక వాదపద్ధతితో నడపడం కార్మిక ప్రభుత్వంవారి తొలి కర్తవ్యమని ప్రొఫెసర్ లాస్కీ ప్రకటించినప్పటినుంచీ లండన్ నగరంలోనే క్రొంతమంది పెద్దలకు పాపం నిద్రపట్టడం లేదు! ఇట్టివారికి మనస్సు కొంతవర్కకానా కుదటపడేటట్లు చేయడం కూడా అట్లీ ఉద్దేశమై వుంటుంది.

ఇండియా కార్యదర్శి నియామకం విషయమై ఇక్కడి భారతీయవర్గాల వారు బహు జాగ్రతగా వ్యాఖ్యానిస్తున్నారు.

హిందూ మహాసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: అఖిల భారత హిందూ మహాసభ కార్యవర్గ సమావేశం ఈనెల 18, 19 వ తేదీలను ఇక్కడ జరుగుతుంది.

బ్రిటిష్ రాయబారం

(1 వ పేజీ తరువాయి)

పాకిస్థాన్ కోర్కె బ్రిటిష్ కార్మిక పక్షం ప్రాధాన్యం ఇస్తుందని క్రిప్స్ ఈ మధ్య అన్నాడు. రాజగోపాలాచారిగారు ప్రకటించిన కొత్త పథకాన్ని కూడా ఇక్కడ శ్రద్ధగా పరిశీలించడం జరుగుతున్నది.

మూడు సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం తరఫున సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తెచ్చిన ప్రతిపాదనలను ఎవరు ఏవిధంగా విమర్శించిందీ పాఠకులకు జ్ఞాపకం వుండే వుంటుంది. భారత రాజ్యాంగంలో చేరే ఇష్టం వున్నప్పటికీ, లేకపోయినప్పటికీ, ఆ రాజ్యాంగ స్వరూప నిర్ణయంలో వివిధ వర్గాలు పాల్గొనవచ్చునని ఆనాటి ప్రతిపాదనలలో తెలియజేశారు. రాజ్యాంగ నిర్ణయ సంస్థ అయిన కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ (ప్రజా పరిషత్తు) నుంచి ఇష్టం లేనివారు వైదొలగవచ్చునన్నారు. ప్రస్తుతం రాజగోపాలాచారిగారు సూచిస్తున్న కొత్త పథకంలో ఆ లోపాన్ని సవరించారు. భారతరాజ్యాంగ సమాఖ్యలో చేరడానికి ఇష్టం వున్నవారు మాత్రమే కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో పాల్గొనవలసి వుంటుందన్నదే రాజగోపాలాచారిగారి పథకంలోని ముఖ్య విషయం. ఈ సి. ఆర్. పథకంలో కూడా లోపంలేకపోలేదు. భారత యూనియనులో చేరని నాల్గు రాష్ట్రాలకు ఈ పథకం ఒక శాశ్వత ప్రతిపత్తినిసంక్రమింప జేస్తున్నది. పైగా, కేంద్ర ప్రభుత్వ పరిపాలన కింద వున్న ఢిల్లీ, కూర్గు, బెలూచిస్థాన్ ప్రాంతాల పరిస్థితి ఏమిటో నాటి క్రిప్స్ ప్రతిపాదనలలోగాని, నేటి సి. ఆర్. ఆ పథకంలోగాని స్పష్టంగా నిర్వచించలేదు. వీటి రాజ్యాంగ భవిష్యత్తుగురించి విశదీకరించడం అవసరం.

మొత్తంమీద, భారత సమస్యా పరిష్కారం విషయంలో బ్రిటిషు కార్మిక ప్రభుత్వం ముందడుగు వేయకతప్పదు. ఏ ఒక పక్షాన్నో, లేదా ఏ ఒక వర్గాన్నో సంతృప్తి పరచడానికి మాత్రమే కార్మిక ప్రభుత్వం పరిష్కారమార్గాన్ని ఆలోచించదు. పరిష్కార యత్నాన్ని విఫలంచేసే అధికారాన్ని ఏ ఒక పక్షానికో, లేదా, ఏ ఒక వర్గానికో ("వీటో" అధికారాన్ని) కూడా ఇవ్వదు.

భారతదేశం విషయంలో కార్మిక ప్రభుత్వం ఏ విధానాన్ని అవలంబించబోయేదీ ఆగస్టు 15 వ తేదీన పార్లమెంటులో జార్జిరాజు ఉపన్యాసం పూర్తిగా విశదపరుస్తుంది.

కాంగ్రెస్ డిటెన్యూలను విడుదలచేసే అవకాశమూ, కాంగ్రెస్ సంస్థలపై ఆంక్షతొలగించే అవకాశమూ ప్రస్తుతానికి నన్నగిల్లినట్లే; పార్లమెంటులో బ్రిటిష్‌రాజు ఉపన్యాసానంతరం ఇవి జరగవచ్చు. ఆగస్టు 9-వ తేదీ మొదలు స్వాతంత్ర్యవారోత్సవాలు జరుపుతామని కాంగ్రెస్ ప్రకటించనవసరమే ఇందుకు చాలాబలమైన కారణం. స్వాతంత్ర్యవారోత్సవాలను యు. పి. ప్రభుత్వం నిషేధించింది కాబట్టి, మిగతా ప్రభుత్వాలుకూడా అదేపని చేస్తవనుకోవచ్చు.

ఫిరోజ్‌షా మెహతాగారి శత వార్షికోత్సవము

రాజగోపాలాచారిగారి ఉపన్యాసము

బొంబాయి, ఆగస్టు 6: సర్. ఫిరోజ్‌షా మెహతాగారి శత తమ జయంత్యుత్సవాల సందర్భాన నేటిపాయంత్రమిక్కడ జరిగిన బహిరంగ సమావేశానికి శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు అధ్యక్షత వహించారు. రాజగోపాలాచారిగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "ఏదో పురాతనకాలపు పురుషుడు, మంచివాడు అని మనం మెహతాగారిని మర్యాదకొద్దీ గౌరవించడంలేదు; తల్లి వార్షికోత్సవాన్ని సంతానం జరిపేలాగున, వర్తమానానికి జనకుడైన ఈ మహనీయుని వార్షికోత్సవం ఆధునికులమైన మనం భక్తితో విధిపూర్వకంగా జరుపుతున్నాము. కాంగ్రెసు పుట్టిన నాటి నుంచి మెహతాగారు సాగుతూ వచ్చారు. 1915 సంవత్సరం వరకు మెహతాగారే కాంగ్రెసు, కాంగ్రెసే మెహతాగారు. సాటిలేని సత్యాన్వేషకులను సృజించిన 19-వ శతాబ్దము యొక్క మహనీయ సంతానమీ మెహతాగారు." "బొంబాయికి అనభిషిక్త చక్రవర్తి" అని పేరు గాంచిన మెహతాగారి స్మారకచిహ్నాన్ని స్థాపించడానికై బొంబాయి పురపాలక వర్గంవారు చేస్తూఉన్న కృషిని ప్రశంసించి, ఈ కీర్తి కాయునికి ఒక స్మారక చిహ్నం కాంగ్రెసనీ, రెండవది బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ అనీ వారు సంభాషించారు. కార్పొరేషన్ వారు బొంబాయి విశ్వవిద్యాలయంలో, వీరి స్మారకచిహ్నంగా, "సివిక్సు, పాలిటిక్సు" అధ్యాపక పదవిని స్థాపించదలచి, ప్రాథమిక వ్యయానికై రూ 1,00,000 ఇచ్చారనీ, ఇది మెహతాగారికి చక్కని స్మారక సంకేతమనీ రాజగోపాలాచారిగారు ఉపన్యసించారు.

మెహతాగారి అడుగుజాడలలో నడవని వారి సాహసమునూ, వారి ప్రజ్ఞా వ్యవసాయములనూ అనుకరించుటయే వీటన్నిటికంటెనూ ఉత్తమమైన స్మారక చిహ్నమనీ, ఈ అనుకరణవలన స్వతంత్రభారతదేశాన్ని స్థాపించి, మహత్తమమైన శాశ్వత స్మారక చిహ్నాన్ని వారికి నెలకొల్పిన వారమగుదుమనియూ వారు ఉద్బోధించారు.

వేదికపై మెహతాగారిభార్య కూర్చున్నారు. కార్యక్రమారంభంలో ఆపెకు రాజగోపాలాచారిగారు పుష్పమాల వేశారు.

సర్ చిమన్‌లాల్ సెటల్‌వాడ్, సర్ హోమీ మోదీ, సర్ బొమాన్జీ వాడియా, ఎస్. ఏ. బ్రెల్వీ, జమ్నాదాస్ ద్వారకదాస్ గార్లు కీర్తిశేషులైన మెహతాగారి ఉత్కృష్టగుణాలను ప్రశంసించారు.

దేశానికీ, బొంబాయి పట్టణానికీ సర్ ఫిరోజ్‌షా మెహతాగారు చేసిన అఖండ సేవను ప్రశంసిస్తూ సభవారొక తీర్మానం కావించారు.

మదరాసుసభ ప్రశంస

మదరాసు, ఆగస్టు 7: "ఇంగ్లాండువలె ఇండియా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వంవారు తోడ్పడవలెను. లేకుంటే ఇంగ్లాండునే ఇండియాక్రింద కీడ్చును." అని సర్ ఫిరోజిషా మెహతాగారంటూ వుండేవారు. ఆ మాటలు యిప్పటికిన్ని నిజమే. తదనంతరం తరంవారు, అధికారుల వాగ్దాన భంగములను సహించలేక స్వాతంత్ర్య సాధనకు వేరు పటుతరమార్గము లనుసరించినచో అది పూర్వనాయకులయడ నిరసన భావంగా నెంచరాదు. విదేశాలలో సామ్రాజ్యాధికారం చెలాయించుచు, స్వదేశంలో ప్రజాప్రతినిధి ప్రభుత్వం ఊడవడం సబబుకాదని బ్రిటిషువారి రిపుకు తెలుసుకొనుట, సర్ ఫిరోజిషావంటివారు అప్పటినుండి చేస్తున్న సలహాల ఫలితముగనే ఎంచవచ్చును". అని మదరాసుమేయరు రాధాకృష్ణపిళ్లగారు నిన్న సాయంకాలం రిపబ్లిక్ సమాలంను తాము ఏర్పాటుచేసిన బహిరంగ సభయందుపన్యసించుచు తెలిపిరి.

సర్ ఫిరోజిషా మెహతాగారు మునిసిపలు సంఘ కార్యములందు ఎక్కువశ్రద్ధ వహించి, మూడుసారులు బొంబాయి మేయరుగనుండిరనిరి. వారి శతవార్షికోత్సవం జరుపుట మన విధి యనిరి. గౌ॥ వి. శ్రీనివాసశాస్త్రిగారు సభకు వచ్చిరి.

జి. ఎ. నటేశనుగారు, మెహతాగారి ఊర్ధ్వవిగ్రహమును కార్పొరేషనుకి బహూకరించిరి. మేయరు దాన్ని స్వీకరించి పూలమాలలు వేసిరి.

తరువాత అన్నిపార్టీల తరఫున పలువురు మెహతాగారినూర్చి ఉపన్యసించిరి. సర్. ముత్తయ్యచెట్టి, సి. ఎన్. ముత్తురంగ మదల్యారు, డా॥ సుబ్బరాయను, అట్టులు హబీబుఖాను, డా॥ బి. కె. జాను, డా॥ ఎ. కృష్ణస్వామి, వి. చక్రయ్యచెట్టి, కె. ఎస్. రామస్వామిశాస్త్రి, టి. చంగల్వరాయనాయుడుగార్లు ఉపన్యసించిరి.

స్థిరపరిష్కారమే కావాలి

1 వ పేజీ తరువాయి

"బ్రిటిష్‌వారు ఇండియా విడిపోవాలి" అని కాంగ్రెసు ఆందోళన చేసింది "సంపూర్ణస్వాతంత్ర్యమే కావాలి" అని ఆందోళన చేసింది. అటువంటి కాంగ్రెసు నేడు వేవెలుప్రభువుగారికి దాసోహమ్మని సాష్టాంగ నమస్కారంచేస్తోంది.

వేవెలు ప్రభువు ఇస్తానని చెప్పిన కార్యవర్గ సభ్యత్వహోదాలను స్వీకరించుటకు సిద్ధమైంది. కారణమేమిటంటే, ప్రస్తుతము అమలులో నున్న రాజ్యాంగవిధానమును అనుసరించి స్వపరిపాలనాధికారం చేతికిరాదు. వేవెలు ప్రభువుగారి అండదేరు నిమిత్తమై ముస్లింలీగును వంచన చేయడానికి అవమానించడానికీ ప్రయత్నం చేశారు. ముస్లింలీగును వేవెలుప్రభువు లక్ష్యం చేయకుండానే తన కార్యక్రమమును సాగించేటట్లుగా చేయవలెనని కాంగ్రెసుపార్టీ చాలా తంత్రాంగం చేసింది. వేవెల్ ప్రభువు హామీనభంగం చేసినాడని కాంగ్రెసు పార్టీవారు నిందించారు. ముస్లింలీగుతో నిమిత్తం లేకుండానే దానిని త్రోసి రాజని వేవెలు తన కార్యవర్గమును ఏర్పాటు చేయుటకుకూడా వాగ్దానము చేసినాడనిన్ని, అట్టి వాగ్దానమునకు వ్యతిరేకంగా ప్రవర్తించాడనిన్ని కాంగ్రెసువారన్నారు. అట్టివాగ్దానం ఆయనచేశాడని నేను తలంపను. వేవెలు ఆప్రకారంగా చేయదలంచి నప్పటికిని ఆవిధంగా చేయగలిగే వాడు కాడు.

దేశంలో రెండే పెద్దపార్టీలు

దేశంలో రెండే పెద్దపార్టీలు ఉన్నాయి. వేవెలు తనరేడియో ప్రసంగంలో ఆ విషయమే సిద్ధాంతీకరించాడు. ఆ రెండు పార్టీలలో ఒకదానికి గాంధీజీ నాయకుడనియు, రెండవదానికి నేను వాయకపడనియు భావించి వేవెలు మాకిద్దరికీ ఆహ్వానములు పంపించాడు. బ్రిటిషువారు యీ రెంటిని రెండు పార్టీలని అంటున్నారు.

కాని యివి దేశంలోని పెద్ద పార్టీలై యున్నవి. ఇతర అల్పసంఖ్యాక సంఘముల హక్కును కూడా కాపాడవలసియున్న మాట నిజమే కాని, 10 కోట్ల జనసంఖ్య గల మహమ్మదీయుల విషయములో అలాకాదు. పశ్చిమోత్తర ప్రాంతములోను ఈశాన్య ప్రాంతములోను మహమ్మదీయులే అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. అక్కడ వారు పాకిస్తానును ఏర్పాటు చేసికొనగోరుచున్నారు. సిమ్లా సభలో కాంగ్రెసు పార్టీవారు నూచించిన పథకమును బ్రిటిష్‌వారు నిరాకరించారు. ఆ పథకమును గిక్కరించి త్రోసివేసే అధికారమును బ్రిటిషువారు నాకు యిచ్చారని కాంగ్రెసు పార్టీ నిందిస్తోంది. ప్రస్తుత రాజ్యాంగ విధానమునకు లోబడియే తాత్కాలిక ప్రభుత్వ వర్గము నొకదానిని ఏర్పాటుచేయుటకు వేవెలు సంకల్పించాడు. కాని, అట్టిది అక్రమము అసమంజసము అని నేను ఇంతకు పూర్వమే వాదించియున్నాను. ముస్లింలీగుకు ఎంత అనర్హదాయకంగ ఉన్నప్పటికీ, కాంగ్రెసు కోరిన దానికి మేము సమ్మతింపజాలము. ఆవిధంగా మేము సమ్మతించనవలెనని కాంగ్రెసు కోరుటకు వీలులేదు.

కాంగ్రెసు కోరేది ఏమిటి?

కాంగ్రెసు కోరేది ఏమిటి? హిందూ రాజ్యమును ఏర్పాటుచేయ గోరుచున్నది. కాని హిందూస్థాన్ త్వరలోనే ఏర్పడవలెననియు, అది స్వతంత్రంగా ప్రత్యేకంగా ఏర్పడవలెననియు ముస్లింలీగు కోరుతోంది. అంతేగాక ఇండియాలో మహమ్మదీయ జనసంఖ్య అత్యధికంగా ఉన్నటువంటి రెండు ప్రాంతాలలోను పాకిస్తాను ఏర్పడవలెనని కూడా ముస్లింలీగు కోరుచున్నది. హిందూరాజ్‌లోనే మహమ్మదీయులను కూడా చేర్పించవలెననే పట్టుదలను కాంగ్రెసుపార్టీయున్నూ, కాంగ్రెసు నూ విడిచిపెట్టనియెడల ముసల్మానులు బ్రిటిషు గవర్నమెంటును విదనాడుకొని హిందూరాజ్ క్రిందపడి యుండుటకు ఒప్పుకొనజాలరు.

సిమ్లాసభ పూర్తిగా మర్దుబు చేయబడినది

సిమ్లాసభ భగ్నమైనదని జనులు అనుచున్నారు. కాని అటునంటిది తిరిగి జరుగకుండా పూర్తిగా మర్దుబు చేయబడినది.

1940 సం॥ నుండియు యుద్ధం జరుగుతూ ఉండడంవల్ల, యీ యుద్ధ కార్యములో మేము బ్రిటనుకు తోడ్పాటు చేయుటకు సంసిద్ధులమైనాము. హిట్లరు యొక్క దురాక్రమణలుగాని జపాను చక్రవర్తియైన మికడో యొక్క దౌర్జన్య దురాక్రమణలుగాని మేము హర్షించలేము. మా స్వలాభంకోసమే మేము తోడ్పడుతామని అన్నాము. ఇంకో విధంగా అయితే మనకేమి లాభము? ఇండియాకు యీ శాన్యప్రాంతంలోను పశ్చిమ ప్రాంతంలోను శత్రువు నాడివల్ల మన యిష్టవాక్కిష్టు నాశనమయ్యేలి, ఆ రెండు ప్రాంతాలలోనే మహమ్మదీయులు అధిక సంఖ్యాకులుగా నివసిస్తున్నారు. హిట్లరు మరింత అధోగతి పాలయ్యే అందువల్ల తాత్కాలికంగా జరుగుచున్న యుద్ధవిజయము నిమిత్తమై తాత్కాలిక పరిష్కారమొకటి చేయవలసినదని కోరుట సంభవించింది. వేవెలుప్రభువు ఇంగ్లండుకు వెళ్లినప్పటినుండి అయిరోపాలో యుద్ధము అప్పటికింకా పూర్తికాలేదు. కాని యిప్పుడు అయిరోపాఖండంలో యుద్ధం పూర్తి అయింది. జపానుతో యుద్ధం పూర్తి కావచ్చింది. జపానువారు దేశకొలదిమైన దూరంలో ఉన్న తమస్వదేశరక్షణకొరకు తమ బలమును ఆయత్తపరచుకొని అదటనే సన్నాహములు చేసుకొంటున్నారు కనుక యిలను తాత్కాలిక పరిష్కారమునుగూర్చి ప్రస్తావించుట అనవసరం.

భారతదేశ స్వాతంత్ర్యసమస్య పరిష్కారం కావాలి

భారతదేశ స్వాతంత్ర్య సమస్యనే ఇకనాయంగా పరిష్కరించాలి. పాకిస్తాను సమస్యను తీర్మానం చేయాలి. భారతదేశ భవిష్యద్రాజ్యాంగ విధానమునందు పాకిస్తాను ఏర్పడుట అవసరం. ఇంకో పద్ధతి భారతదేశానికి క్షేమకరం కాదు. ఇది ముసల్మానుల న్యాయమైన ధర్మమైన కోరిక. ఈ విషయంలో మేము మా పట్టు వదలుకొని యితరుల మాటలను లక్షలోనుంగము.

ఎన్నికలలో పోటీచేస్తాం

జరుగబోయే శాసనసభల ఎన్నికలయందు మేము పోటీచేస్తాం. ముస్లింలీగుకు ఎంత ప్రాతినిధ్య మున్నదో సందేహించెవారికి మా బలము ఋజువుచేస్తాము. మనము మన అంగబలమును బాగా సమకూర్చుకొని కట్టుకిట్టంచేస్తే ఎన్నికలలో నిస్సంశయంగా మనము గెలుస్తాం. ముస్లింలీగుయొక్క పేరు ప్రపంచమంతటను మారుమ్రోగుతోంది. మహమ్మదీయుల కిప్పుడొక నూతన జాతీయప్రబోధం కలిగింది. సిమ్లాసభలో ముస్లింలీగును నిర్లక్ష్యం చేసి త్రోసిరాజని వ్యవహారం పూర్తిచేసియుండిన యెడల, ఎన్నికల ఖర్చుకోసం యీ ద్రవ్యమును యిప్పుడు నేను మీ వద్దనుంచి ఆడిగి పుచ్చుకొనుచున్నట్లుగా ద్రవ్యనిధిని అడిగి తీసికొనేవాడనుకాను మన పాకిస్తాను పరమావధిని సాధించుటకై మీరందరు పూర్తిగా త్యాగంచేయు

ఆర్టు పిక్చర్ ఆల్బములు

మంచి ఆకర్షణీయమైన బొజులలో సుందరీ సుదాలను తీసిన వర్ణని సుక్రాత్త ఫోటోలు. ఒక్కొక్కటిలో 12 ఫోటోలు వస్తవు. పోస్టేజి 8 అణాలు అవుతుంది.

1. ప్రపంచ సుందరీమణులు రు. 3/-
2 భారత సుందరీమణులు రు. 3/-
2 ఆల్బములు పూర్తిసెట్టు యిపుడు 5-8 మాత్రమే. పోస్టేజి వుంటుంది. 6(2-102)

GERG BOOK DEPOT,
Anarkali (A. P.) Lahore.



మీకు కావలసిన రైసు హల్లర్లు, పిండి మిషనులు, నీ కాయ మిషనులు, పంపు సెట్లు, వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
5, సింబుదాస్ వీధి,
జి. టి. మదరాసు.

విరేచన బద్ధకం
ఉపేక్షచేయవద్దు
అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద మచ్చలు
4 చర్మముమీద పొక్కులు
5 నోటి దుర్వాసన
6 తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9 శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3.

జిల్లా ఏజంట్లు కావలెను.

కుష్ఠు, బొల్లి

వగైరా చేహమచ్చలు, సెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాలలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.

అమ్మకము

ఆయిల్ యెక్సుపెల్లర్సు "క్రప్"

స్టాండర్డు కైజ్ మంచి పనితనము గలవి తగ్గింపుధరలలో అమ్మబడును. ఎం.ఎ.ఎస్. అండ్ కంపెనీవారిచే తయారుచేయబడినది.

సోల్ ఏజంట్లు:
M/s. Bhagwandas Rajkumar & Co.,
Lakshmi Nivas. Ramgali No. 4,
Brandreth Road, Lahore.

ELECTIONS

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు సెనేటు ఎన్నికకు రిజిష్టర్డు పట్టభద్రుల స్థానములలో ప్రస్తుతము ఎన్నిక జరుగు స్థానమునకు నేను అభ్యర్థిగా నిలచుచున్నాను. సోదర రిజిష్టర్డు పట్టభద్రు లందరును ఈయెన్నికలో నాకు తమ ఓటునిచ్చి నా అభ్యర్థిత్వమును బలపఱుపప్రార్థన.

ఎజ్జోజు మాధవాచార్యులు, ఎం.ఏ;
నూజివీడు, 4-8-45.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

రైల్వే గ్రెయిన్ షాపులపద్ద కట్టెలను నీల్చుట

పరంబూరు, రాయపురము, సాల్టు కొటార్సు, తండియాంపేటపద్ద రైల్వే గ్రెయిన్ షాపులలో కట్టెలను నీల్చుటకు, ఒక్కొక టన్ను పద్ధతిలో రేటు తెలియపరచుచు, సమర్థత గల కంట్రాక్టరులనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పైన తెలిపిన గ్రెయిన్ షాపులలో ప్రతి నెల మొత్తము 1,000 టన్నుల కట్టెలు (4 అ॥ పొడవు 12 అం॥ డయామీటరు మించని మొద్దులు) నీల్చవలసియుండును. ప్రతిమొద్దు 9 అం॥ల చుట్టులావుకు హెచ్చని సైజులలో నీల్చవలెను. నెలసరి మొత్తము మారుచుండి, మొత్తమునకు గ్యారంటీ యివ్వబడదు.

గెలుపొందిన టెండరుదారు కొద్ది నోటీసుతో వచ్చి పనిచేసేటట్లు గ్యారంటీ యివ్వటానికి బాండు వ్రాసి యివ్వవలెను.

గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకుగాను యీ కంపెనీవారివద్ద రు 500/- సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను. దీనిపై వడ్డీలేదు.

ఈ విషయంలో యింకా యేదైన వివరములు తెలిసికొనగోరువారు దినవు సంతకము దారునుండిగాని, రాయపురంలో అసిస్టెంటు ఫుడ్ కంట్రోలరునుండి గాని తెలిసికొనవచ్చును.

టెండర్లను సీలుచేసి మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, వార్ ప్లానింగ్, డెప్యూటి జనరల్ మేనేజరు గారికి 1945 ఆగస్టు 14 తేదీ సా॥ 3 గం॥కు మించకుండా చేరుటట్లు పంపవలెను.

Park Town Madras. 4—8—45. } Dy. General Manager (War Planning.)

సర్వసంజీవి

చురుకు, కొరుకు, బట్టంటు, మాత్రం పెంట రక్తముపడుట, తెలుపు, యెరుపు పసిమి శెగగోగులు హరించును.

20 మాత్రలు సీసా 1-కి రు 2-0-0.

యన్. వి. శాస్త్రి అండు కో,
ముప్పవరం, పెరిదేపిపోస్టు. (వయా) బంగోలు.



రాష్ట్రవార్తలు

అనకాపల్లి

వర్తకసంఘంవారు 30 వేలు వెచ్చించి కొప్పల ఆస్పత్రిని స్థాపించారు. ఇన్ చేమంట్సు వార్డుగూడా ఏర్పాటైనది.

తెనాలి

హరి లక్ష్మీనరసింహం (సంస్కృత కళాశాల వ్యాకరణ సహోపాధ్యాయులు) గారు నెల్లూరు సంస్కృత కళాశాలకు ఉపాధ్యాయులుగా వెళ్లే సందర్భంలో, చింతలపాటి దక్షిణామూర్తి శాస్త్రి (ప్రిన్సిపాల్) గారి అధ్యక్షతను నీడ్కోలూ, విందూ జరిగినవి.

వంగలపూడి

ఈ 3 న సభ జరిగింది. పరాసేని విశ్వేశ్వరరావు, నరసింహాచార్యులు గార్లు రైతు సమస్యలను యువకుల కర్తవ్యములను గూర్చి మాట్లాడారు. రాజమండ్రి యువజన కాంగ్రెసువారు బుర్రకథను చెప్పారు.

తిరుపతి

విద్యార్థి కాంగ్రెస్ సమావేశం మొగిలి శ్రీనివాసులుగారి అధ్యక్షతన జులై 29 న జరిగింది. రామచంద్రమూర్తి, సుబ్బారెడ్డి, పి. శేషయ్యలుగారలు మాట్లాడారు.

శ్రీ జయతీర్థస్వాములవారి ఆరాధన పండిత నారాయణదాసుగారు చేశారు. అభిషేకం, అర్చన, పూజారాధనలు జరిగినవి.

ఆదవాని

స్కూల్ ఫైనలు తెలుగువిద్యార్థులకు తెలుగుపండితుడు ప్రతిదినము వ్యాకరణము, ఛందస్సు అలంకారములు చెప్పి చెప్పి విద్యార్థులను విసిగించుచేకాక తానున్ను విసుగుచెందుతున్నాడు. హైస్కూలు ప్రారంభమై రెండుమాసాలైనది. సంస్కృతం, ఉర్దూ, కన్నడం, ఇంగ్లీషు పాఠాల పుస్తకాలు వచ్చి సలక్షణంగా జరుగుతున్నవి. కాని తెలుగుపుస్తకం రాక తెలుగు చదువు ఇలా సాగుతున్నది.

పొన్నూరు

జూలై 30 సాయంత్రము పంచమర్తి కోట్లింగం గారి అధ్యక్షతన ప్రగడ కోటయ్యగారు పొన్నూరు చేనేత సంఘం ప్రారంభిస్తూ నేతపరిశ్రమ ప్రస్తుతస్థితిగతులను ముచ్చటించారు. పంచమర్తి కోట్లింగం గారు అధ్యక్షుడుగను, మాచర్ల హనుమంతరావుగారు ఉపాధ్యక్షుడుగను, బట్టు వేంకటేశ్వర్లు పవల వెంకటేశ్వర్లు కార్యదర్శులుగను, మరి అయిదుగురు సభ్యులుగను కొత్తకార్యవర్గపు ఎన్నికలు జరిగినవి. సభవారు పరిశ్రమకు సంబంధించిన తీర్మానాలు చేశారు.

రాజమండ్రి

రాజమండ్రిపట్నం యువ కాంగ్రెసు వారు జులై 30 న మత్యాలలంకలోను, ఆగస్టు 1 న ఆర్యాపురంలోను బుర్రకథ సభలు చేశారు. పరాసేని విశ్వేశ్వరరావు గారు ఉపన్యసించారు.

రాజమండ్రి చుట్టల పనివారల యూనియను సర్వసమావేశము ఆగస్టు 2 న అవంతీప్రెస్సులో ఆడ్డాల గంగరాజుగారి అధ్యక్షతన జరిగినది. కలకత్తాబీడీమజ్దూర్ యూనియను ఆర్గనైజరు కిష్ణరాయ్ గారు ఉపన్యసించారు.

పంట్ వర్కర్స్ యూనియన్ సర్వసమావేశము ఆగస్టు 2 న బి. రామస్వామి గారి అధ్యక్షతన ధనికేశ్వరంలో జరిగినది. తండేర్యను నియమించు విషయమై ఎగ్జిక్యూటివ్ ఎంజినీరు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నందుకు సభవారు నిరసిస్తూ తీర్మానించారు.

కర్నూలు

కర్నూలు మ్యునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశము జూలై 31 న జూటూరు రామయ్యశెట్టిగారి అధ్యక్షతను జరిగినపుడు ఆగస్టు 8 నుంచి రంజాన్ పండుగలో మహమ్మదీయులకు నీరు, దీపం వసతులుచేయ నిశ్చయించారు. అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో వెంకటచి కమిషనరు రాజేంద్రరావునాయుడుగారి మృతికి సంతాపం తెలిపారు. ప్రధాన వీధులకు రెండు ప్రక్కలను కాలిబాటలు నిర్మించమని రు. 1365 లు మంజూరుచేశారు.

కర్నూలు జిల్లా రోడ్ ట్రాఫిక్ బోర్డు జులై 31 న కలెక్టరు అధ్యక్షతన జరిగినపుడు కర్నూలు బస్ స్టాండు విషయమై బస్ ఖామందులు పంపుకున్న అర్జీలు విచారించి ఏమీ తీర్మానించకపోయినను జిల్లా పోలీసు సూపరింటెండెంటు మ్యునిసిపల్ కమిషనరుతో యీ విషయం సంప్రదిస్తామన్నారట.

రాయలసీమ సహకార విచారణసంఘం వారు కర్నూలు జిల్లాలో ఆరురోజుల కార్యక్రమం చేపట్టుకున్నారు. ఆగస్టు 28, 29, 30 తేదీలలో కర్నూలులో విచారణచేసి 31 న సంజ్యాలపోయి సెప్టెంబరు 1, 2 లలో అక్కడి విచారణ పూర్తి చేసుకొని మద్రాసు పోతారు.

పెద్దకొండ నర్సప డొకడు చక్రవర్తి లెక్కలుంచనందుకని డోను డివిజనల్ మేజస్ట్రేటు రు. 50 లు జుల్మానా వేశారు.

ఏలూరు

సి. ఆర్. రెడ్డి మునిసిపలు కాలేజి విద్యార్థులు జులై 30 న సమావేశమై సాహిత్య సమితి నేర్పరచుకున్నారు. ప్రిన్సిపాల్ డి. యస్. సుబ్రహ్మణ్యం గారు గౌరవాధ్యక్షుడుగను, చంద్రశేఖరంగారు అధ్యక్షుడుగను, ప్రత్తిశేషయ్యగారు ఉపాధ్యక్షుడుగను, బడేటి వేంకటేశ్వరరావుగారు కార్యదర్శిగను యెన్నికలు జరిగినవి.

జులై 27 న ఏలూరు జట్కా బండవారు తెంటు అప్పలస్వామిగారి అధ్యక్షతన సమావేశమై జట్కా సంఘం ఏర్పరచారు. హనుమసెట్టి రామారావు గారిని అధ్యక్షుడుగను, కట్టమూడి వీరన్నగారిని ఉపాధ్యక్షుడుగను, మహమ్మద్ మున్షీగారిని కార్యదర్శిగాను యెన్నుకున్నారు.

తిరుత్తని

తెప్పఉత్సవ సమర్పణంలో పోలీసులు అసమానంయిన అనుచుల వెంకటమ్మ, బాణాల సుందరమ్మగార్లను అరెస్టు చేశారు. వీరు బిట్రగుంట రైల్వే సెటిల్ మెంటుకు చెందిన సి. టి. ఆస్టు ఖైదీలనీ, వీరిమీద రెండు సెక్యూరిటీ కేసులున్నాయనీ, తప్పించుకు వచ్చారనీ తెలుస్తున్నది.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి తెప్పఉత్సవం ఈ 2 నుంచీ జరిగింది.

వారణాసి రఘునాథరెడ్డి (చిత్తూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు) గారు ఈ 2, 3 లలో ఇక్కడ మకాంచేసినారు. నిర్బంధ ప్రాథమిక విద్యాకేంద్రాలను చూచి, పాఠశాలల కట్టడాలు మొదలయినవి ఏర్పాటు చేసి వెళ్లారు.

తిరుపతి దేవస్థానం ఎస్టేట్ తహశీల్దారుల కాన్ఫరెన్సు ఈ 3 న జరిగింది. ఏ. జయరామనాయుడుగారు అధ్యక్షతవహించారు. ఎస్టేటుతరపున వ్యవసాయశాఖాధికారినీ, ఆరుతాలూకాలలో ఆర్గురు వ్యవసాయ డిమాన్స్ట్రేటర్లనూ నియమించి రైతులలో ప్రచారం చేయించాలనీ, శిస్తుల వసూళ్లూ జలవసతులూ మున్నగువని సక్రమంగా సాగించాలనీ తీర్మానించారు.

తూములూరు కాంగ్రెసు సంఘం

తెనాలి, ఆగస్టు 2: తెనాలితాలూకా కాంగ్రెసువారు తూములూరు గ్రామంలో అవుతురామిరెడ్డిగారి అధ్యక్షతన సభచేశారు. జిల్లాఎన్నికల అధ్యక్షుడు నన్నపనేని వేంకటరావుగారు పతాక ప్రతిష్ఠచేశారు. మంతెన వేంకటరాజు, వి. యల్. సుందరరావు మున్నగువారు ప్రస్తుతరాజకీయ పరిస్థితులనుగురించి ఉపన్యసించారు. అవుతు సరవారెడ్డిగారు అధ్యక్షుడుగను, షేక్ మహబూబ్ సాహెబుగారు ఉపాధ్యక్షుడుగను, అవుతు రామిరెడ్డిగారు కార్యదర్శిగను, బద్దకోట మల్లయ్యగారు సహాయ కార్యదర్శిగను, గాజుల వెంకటేశ్వర్లు, పెనుగొండ ఆంజనేయులు, జంగాకోటి రెడ్డిగారలు కార్యవర్గసభ్యులుగను ఎన్నికలు జరిగినవి.

జిన్నా చౌకటవరు

గుంటూరు, ఆగస్టు 1: గుంటూరు పురసంఘ అత్యవసర సమావేశం నిన్నసాయంత్రం పొత్తూరి వేంకటప్పయ్యగారి అధ్యక్షతన జరిగినపుడు మ్యునిసిపల్ పుస్తకాలయమునకు ఎదురుగా కడుతున్న జిన్నా టవరును గురించి కలెక్టరు వ్రాసిన లేఖాంశములను కమిషనరు సంజీవతల్వార్ గారు వివరించి చెప్పారు. జనాబ్ మహమ్మద్ మస్తాన్ సాహెబుగారి తీర్మానానుసారము సదరు టవరుకు జిన్నా చౌకటవరు అని పేరుపెట్టుటకు మ్యునిసిపల్ కౌన్సిల్ వారు నిశ్చయించారు. పాత హైస్కూల్ సడింపల్లి నరసింహారావుగారి శిలావిగ్రహమును బహిరంగ స్థలంలో నిర్మించవలెననిన్నీ, అందుకయే ఖర్చులు ప్రజలనుంచి వసూలుచేయకలెననిన్నీకూడా నిర్ణయించారు.

వందరూపాయలు జరిమానా

కాకినాడ, ఆగస్టు 4: శత్రువుకు సహాయపడుతుందనే సమాచారం ఒక జాబులో తెలియనరచి సందుశని గుడిమెట్ల పెద్ద రంగయ్య (పాలకొల్లు) గారికి దేశరక్షణ నిబంధనలకింద వందరూపాయల జరిమానాను కాకినాడ అడిషనల్ ఫస్టుక్లాసు మాజిస్ట్రేటుగారు విధించారు.

సాహిత్యసభ

కాకినాడ అభ్యుదయ రచయితల సంఘంవారు, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను జులై 30, 31 లలో సాహిత్య సభలను చేశారు. శ్రీరంగం నారాయణబాబుగారు మాట్లాడారు.

మృతి

దుర్గాస్వామి అయ్యంగార్ (20 సం. తిరువని వేంకటేశ్వర కళాశాల విద్యార్థి) కొద్దిగా సుస్తీచేసి జులై 30 న మరణించాడు. ఒకసెల క్రితమే ఇతనికి వివాహం అయింది.

వార్తావళి

తుని క్లాత్, యూరన్ అండ్ కాటన్ మర్చంట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం కోమాపల లక్ష్మీనరసయ్యగారి అధ్యక్షతను జరిగింది.

బుక్కపట్నం ప్రజలు చిమూరు అట్టి సైడీల కేసు నడిపే విషయంలో శ్రీమతి అనసూయాబాయి కాశీగారికి 8-2-0 పంపారు.

గూడవల్లి గ్రామ యువజన కాంగ్రెసుకు ఘంటా సుబ్బారావుగారిని అధ్యక్షులుగానూ, ఘంటా కోటయ్యగారిని కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు. రైతు కాంగ్రెస్‌కు గోగినేని మల్లికార్జునరావుగారిని అధ్యక్షులుగానూ, రావిపాటి సూర్యనారాయణగారిని కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు.

రేపల్లెలో తాలూకాలోని వివిధ కాంగ్రెసు సంఘాలు ఈ నభ్యగమండ మృత్యుంజయరావుగారి అధ్యక్షతను సమావేశమైనారు. మహాసభలు జరిపేందుకు యార్లగడ్డ శేషయ్య మున్నగువారు కల ఉపసంఘాన్ని నియమించారు.

గొడిచెర్లలో గ్రామ చేనేత సభ ఈ 1 న జి. అప్పలరాజుగారి అధ్యక్షతను జరిగింది. అక్కల కోటయ్యగారు మున్నగువారు మాట్లాడారు. నూలుకొరత తొలగించాలి, పత్తిపంటపై నిషేధాన్ని తొలగించాలి, చేనేత బట్టల ధరలను కంట్రోలు చేయరాదు అని ప్రభుత్వాన్ని కోరారు.

పేరేరులో గ్రామ చేనేత కార్యవర్గం వారు జులై 30 న పోలిశెట్టి వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు.

గుంటూరు మ్యునిసిపల్ పనివారల సర్వసభ్య సమావేశం జులై 30 న ఏ. పిచ్చయ్యగారి అధ్యక్షతను జరిగింది.

బాపట్ల కుట్టుపనివారల సంఘ సర్వసభ్య సమావేశం ఈ 1 న కొత్త నరసింహారావుగారి అధ్యక్షతను జరిగింది. కంట్రోలుధరలకు దారం సరఫరా చేయవలసిందిగా జిల్లా యార్న్ కంట్రోలు ఆఫీసరును కోరారు.

వల్లభాపురంలో రైతుకాంగ్రెసువారు జులై 30, 31 లలో సభలుచేశారు. ఆళ్ల వెంకట సుబ్బారెడ్డిగారు మున్నగువారు సభల్లో పాల్గొన్నారు.

కోమర్రులో అల్లం మాణిక్యాలరావుగారి అధ్యక్షతను జులై 30 న చేనేతవారి సభ జరిగింది.

నందిగామతాలూకా జయంతి గ్రామంలో జులై 29 న రైతు కాంగ్రెసువారు పామిరెడ్డి వెంకట సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సభచేశారు. బండారు వీరమల్లు దుర్గాప్రసాదరావుగారు మాట్లాడారు.

మద్రాస్‌లో జటావల్లభుల పురుషోత్తంగారు ఈ 2 న శ్రీ చిరంతనానంద స్వామివారి అధ్యక్షతను జరిగినసభలో "సైన్సు-హిందూమతము" అనే విషయమై ఉపన్యసించారు.

కర్రి భీమిరెడ్డి జమీందారుగారు (కొల్లమామిడాడ) రాజమండ్రిలో జులై 16 న వేదవేత్తలయిన బ్రాహ్మణోత్తములకు గజదానం చేశారు.

ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ గుంటకల్ బ్రాంచి వార్షికోత్సవం జూలై 29, 30 లలో జరిగింది. కె. ఎల్. నరసింహంగారు అధ్యక్షతవహించారు.

యలమంచిలి తాలూకా ధర్మవరంలో బండారు కనకయ్య, కోసూరు వీరభద్రుడు గారి అగ్రాసనాధిపత్యాన ఫిర్కా చేనేత పారిశ్రామికుల సభ జరిగింది.

గన్నవరంలో తాలూకా ఎయిడెడ్ టీచర్స్ యూనియన్ మహాసభ ఎం. నరసింహంపుగారి అధ్యక్షతను జరిగింది. ఎస్. సీతారామాచారిగారిని అధ్యక్షులుగా, కె. వెంకటప్పయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

తిలక్ వర్ధంతి

కాకినాడలో ఆంధ్ర విద్యార్థి కాంగ్రెసువారు మొక్కపాటి నరసింహశాస్త్రిగారి అధ్యక్షతనసభచేశారు. హేమచంద్ర భాస్కరరావు, కృష్ణమూర్తిగార్లు మాట్లాడారు. మహీధర జగన్మోహనరావుగారి అధ్యక్షతను ట్రేడ్ యూనియన్ కౌన్సిలు విద్యార్థిసంఘం, కమ్యూనిస్టుపార్టీల యాజమాన్యాన సభ జరిగింది. మార్కండేయరాజు, ఎస్. ఎస్. చౌదరి, ఆర్. చిన్నారావుగార్లు మాట్లాడారు.

పదవితగ్గింపు

కర్నూలు, జూలై 31: ఇపుడు సంధ్యాల మ్యునిసిపల్ కమిషనరగు సి. పి. సుబ్రహ్మణ్యంగారిని పంచాయతీ ఆఫీసరుగా నియమిస్తూ లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరు ఉత్తర్వు చేసినట్లు తెలుస్తున్నది.

ఈయన కర్నూలు మ్యునిసిపల్ కమిషనరుగా ఉన్నపుడు అప్పటి సివిల్ ఇంజనీరుకును, (ఇపుడు బళ్ళారిలోనున్న) ఆయనకును గతమార్చిహుసంలో కౌన్సిల్ హాలులో రగడజరిగిన వైనము అప్పట్లో పాఠకులకు తెలిసినదే. ఈ విషయమై కౌన్సిలువారు కోరగా ప్రభుత్వంవారు విచారించి సివిల్ ఇంజనీరు చర్యమనియుర్మించినట్లు కమిషనరుచర్యను కూడ మనిర్మించి తెలిపినట్లు పంచాయతీ ఆఫీసరుగా తగ్గించినారని తెలుస్తున్నది.

స్త్రీలపాలిటి చింతామణి

అనసూయ - విమల

అనసూయ:—విమలా! వారముక్రోజులనుంచి నీలో యేదో మార్పు వచ్చింది. ఏం కారణం? ఇపుడు ముఖం కళకళలాడుతూ వచ్చుతున్నదే.

విమల:—అవునే అనసూయ! ఇపుడు మాయింట్లో అన్నం వేళకు, రగడ, గద్దలేకుండా వున్నది. మొన్న బెజవాడ పుష్కరాలకుపోయి మా వారు

సుస్సీస్ చారు పొడి, సాంబార్ పొడి, అన్నంలో పొడి

కొని తెచ్చారు. అవి వాడుతుంటే, మా వారు అన్నం ముందర అల్లరి చేయకుండా కడుపునిండా భోంచేసి వెళుతున్నారు.

అనసూయ:—వీటిసంగతి మన పక్కవీధిలో కమల గూడ చెప్పింది. అయితే నిజమే నన్నమాట.

విమల:—అందులో, వాటిని ఆచారవంతులైన బ్రాహ్మణులచేత చేయిస్తారట.

అనసూయ! చెపితే నమ్మవుకాని, యెంతరుచిగా యెంతమంచివాసనగా వుంటవే అవి.

అనసూయ:—అయితే అవి కావాలంటే యెవరికి వ్రాసి తెప్పించుకోవాలి?

విమల:—

సుస్సీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
గాంధినగరం, బెజవాడ.

హరనాథ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్

ఆయిల్ Expellors ను చవుకగా బెజవాడనుండిగాని లాహోరునుండిగాని వలయువారికి రెడీస్టాకునుండి సరఫరా చేయబడును.



ఇవిగాక మావద్ద అన్ని మిల్లు సామానులు Expellors సామానులు సరసమైన ధరలకు అమ్మబడును.

ప్రొప్రయిటరు:— చుండూరి సీతారామయ్య,

కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, బెజవాడ

ఒకదినమునకు రూ 34,00,000 ఋణముగా నివ్వబడుచున్నది

నూటికి 3 వంతుల వడ్డీనిచ్చే మొదటి విక్టరీ ఋణము విషయములో 14 నెలలకంటె తక్కువ కాలపరిమితిలోనే 112 కోట్లరూపాయలకు మించిన ధనము ఋణముగా యివ్వబడినది. ఇది 1945వ సం॥ ఫిబ్రవరిలో తిరిగి తీసికొనబడినది.

నూటికి 3 చొ॥న వడ్డీనిచ్చే (1959-61) రెండవ విక్టరీ ఋణము లాభకరమైన షరతులమీద ఇండియాదేశమునకు డబ్బును అప్పుగానిచ్చు మరియొక అవకాశమును మీకు ఇచ్చుచున్నది. మీరు మీ దేశమునకు సేవ చేయుచున్నారు, ధరలను తగ్గించుటకు సహాయపడుచున్నారు. నూటికి సంవత్సరము 13 3 వంతుల చొప్పున యీయబడు లాభములో ఆదాయపు పన్నును త్రోసివేసి మిగిలిన మొత్తమును సంవత్సరములో రెండుసార్లు మీ వైవిలాసమునకు పంపబడును.

ఎంత మొత్తమునైనను మీరు ఈ ఋణములో వినియోగించవచ్చును. 1959వ సం॥ ఆగస్టు 15వ తేదికి ముందుగా కాకుండను, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె ఆలస్యము కాకుండను అసలు విలువ చొప్పున తిరిగి చెల్లించుటకు గవర్నమెంటువారు హామీనిచ్చిరి. ఈ మధ్య మీరు మీ మూలధనమును పుచ్చుకొన కోరునెడల ఋణము మార్కెటులో యెప్పటికప్పుడు క్రయమగును. మీరు ఆదాయపుపన్ను చెల్లింప నవసరము లేకున్నను, తక్కువరేటు చొప్పున చెల్లింపవలసియున్నను, మీరు పన్ను ముజరా పుచ్చుకొనవచ్చును.

ఈ ఋణమును కొనుటకు మీబ్యాంకర్లకు లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో, యితర స్థలములలో ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియావారి శాఖలలో, లేక యే గవర్నమెంటు ట్రెజరీలోనైనను దరఖాస్తుపెట్టుకొనుడు.

AAA 223

డబ్బును కూడబెట్టి అప్పుగానీయండి
నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే
1959-61 వ సం॥ల
రెండవ విక్టరీ
ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

కోహినూర్ "బిస్కి" పాప్లిన్ షర్టింగ్ "182" నలుగురకే లాగులు తరించి. అవరు — "హార్మింగర్" కేంబ్రిక్సు — తరించి ఆదిన—రకరకాల దుస్తులను తరించి ఆ కుర్రవాడు—ఎంతబాగా, అందంగావున్నారో చూడండి. కోహినూర్ గుడ్డలు అందానికి బలానికి పేరుగాంచినవి.

Kohinoor

KOHINOOR MILLS COMPANY LTD.

Enquiries to :—

V. S. APTE & SONS Mulji Jetha Market BOMBAY 2

51

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.

వారు తమ ముఖ్యమైన సరుకులకు మద్రాసు రైలుప్యాసుకు ధరలు అప్పుడప్పుడు ప్రకటించుచుందురు.

లోకువ్యాపారస్తులు, అధికలాభములు పొందకుండ చిల్లర కొనుగోలుదారుల రక్షణకై యీధరలు ప్రకటింపబడుచున్నవి. కాని సరుకులు విరివిగా దొరకునని కొనుడు.

దిగువ తెలిపిన ధరలన్నియు 112 పౌనులకు నిర్ణయింపబడినవి. ఇవి ఖాయమగావు. లోకువర్తకులకు కొనుగోలుదారులకు ఇదివరకే సరాసరి సరుకులు ఇవ్వబడుచున్నవి. గాన సరుకులకు వ్రాసినను గమనింపబడవు.

చాకలి సోడా (అర్ధచంద్రమార్కు) 20 పౌనుల బస్తా	రు.	17	6	0
మంగాడి సోడా ,,	...	8	1	0
తినే సోడా ,,	...	14	4	0
వెలిగారం ...	...	41	9	0
మైలుతుత్తం (బ్లిటిమ్) ...	...	45	14	0
నవాసాగరం (పౌడరు) No. I. F. W.	...	26	2	0
నవాసాగరం (ఖడ్డీలు) ...	...	45	13	0
నవాసాగరం (బిళ్లలు) ...	...	47	10	0
రోస్టెలఖారం (పౌడరు) ...	...	38	6	0
రోస్టెలఖారం (గడ్డ) ...	...	44	1	0
కాస్టిక్‌సోడా (గడ్డ) (సి) ...	...	18	13	0
కాస్టిక్‌సోడా (ఫ్లేక్) (సి)...	...	21	9	0
సోడియం సైనైడ్ (సి)...	...	26	12	0
బ్లీచింగ్ పౌడరు (సి)...	...	12	12	0
లిక్విడ్ క్లోరిన్ (సి)...	...	0	9	6 పౌనుకు
హైడ్రోసల్‌ఫైట్ ఆఫ్ సోడా (సి)	...	88	6	0
సోడియమ్ సల్‌ఫైడ్ U. K.	...	19	9	0
ఎనిమైడ్రస్ అమ్మోనియా ...	...	1	7	6 పౌనుకు
బోరిక్ యాసిడ్ 1 పౌను పొట్లములు	...	81	12	0
బోరిక్ యాసిడ్ 112 పౌనుల పీపా	...	64	14	0

(సి) అను గుర్తుపెట్టిన సరుకులు గవర్నమెంటువారిచే కంట్రోలుచేయబడినవి.

బ్రదర్ అటకోవారి హైడ్రోసల్‌ఫైట్ ఆఫ్ సోడా, ఫార్మసల్‌కు యిండియాలో యింపీరియల్ కెమికల్ యిండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్‌వారు సోల్ సెల్లింగు యేజంట్లు అయియున్నారు.

మూలవ్యాధి పీడితులు

మూలవ్యాధితో అనేకమంది బాధపడుతున్నారు. వారిలో మీరుగూడ కొలయాపు చేయకద్దు. "పిల్ బట్టు పైల్ గాన్" అనేమందు చాలా మంచిది. లోపలికి తీసుకోవలెను. శ్రేష్ఠమయిన ఔషధమని అందరు కొనియాడినది. అనవసరాని, యెక్కువఖర్చు గాని లేకుండ అది మీ వ్యాధిని పోగొట్టును. ఏవయసులోనైనా యటువంటి మూలవ్యాధినైనా, ఎంత కఠినమైనదైనా, ఎంతకాలంనుండి బాధపెడుతున్నదైనా మూలవ్యాధిని యీమందు వెంటనే పోగొట్టును. ఇప్పుడే అమోఘమైన యీమందును వాడి శాశ్వతంగా యీ భయంకరవ్యాధినుండి విముక్తులుకండు. ఖరీదు రు. 10/- పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

పులిపాడు 2 ఖూనీల కేసు

18 మంది ముద్దాయిలు

6 గురికి ఉరి: 3 గురికి జన్మఖైదు: 9 మందికి ఏడాది శిక్ష

నుంటూరు, ఆగస్టు 2: పులిపాడు రెండు హత్యలకేసులో ఎసెసర్ల ఏకాభిప్రాయముతో అంగీకరించక సెషన్స్‌జడ్జి పి. కృష్ణమాచార్లుగారు నేడు తీర్పు చెబుతూ ఆరుగురికి ఉరిశిక్ష వేశారు. 3 గురికి జన్మఖైదు విధించారు. 9 మందికి ఏడాది కఠిన శిక్ష వేశారు.

ఈకేసులో ముద్దాయిలు 18 మంది. ప్రాణంతీస్తే ఆయుధాలతో వీరు కొట్లాడినారని, పులిపాడు గ్రామస్థులు జొన్నపాటి చిన శివయ్య, యీ సుబ్బయ్య అనువారిని హత్యచేశారని, మరి ముగ్గురిని గాయపరచినారని,- ఇదంతా 1944 డిసెంబరు 29 న జరిగిందని పోలీసువారు కేసు పెట్టారు.

ముద్దాయిలందరు గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా పులిపాడు వాస్తవ్యులు: 1. పులుకూరి కోటయ్య (పులిపాడు పంచాయతీ బోర్డు అధ్యక్షుడు; రైతు ఫారెస్టు పంచాయతీ అధ్యక్షుడు)- 2. కొండపాటి వెంకటనరసు-3. యీ. మల్లయ్య 4. ఈ నలసీతయ్య- 5. యీ. హనుమయ్య- 6. యీ పైడయ్య—7. వెంపటి వెంకటరాముడు – 8 వండపాటి రామయ్య- 9. కె. రాజయ్య 10. యం. నరసింహం (పులిపాడు గ్రామసునసు) - 11. వి. వెంకయ్య - 12. యం. నరసయ్య - 13. యం. వెంకటరామయ్య - 14. కె. జానయ్య - 15. యస్. కోటయ్య - 16. కె. కృష్ణయ్య - 17. సి. చంద్రయ్య - 18. ఈ. వెంకటనరసు అనేవారు ముద్దాయిలు. వీరందరిపైన ప్రాసిక్యూషన్ వారు పినల్ కోడ్ 148, 149, 302, 147 సెక్షన్లనను సరించి కేసు పెట్టారు.

ప్రాసిక్యూషన్ తరఫున 21 మందిని, ముద్దాయిల తరఫున 14 మందిని సాక్షులను కోర్టువారు విచారించారు. ముద్దాయిలందరూ నిర్దోషులమన్నారు. ఎసెసర్లందరూ ముద్దాయిలు నిర్దోషులని ఏకాభిప్రాయము చెప్పారు. కాని జడ్జీ వారితో ఏకీభవించక పైనతెలిపినట్లు శిక్షించారు. కేసు విచారణ జులై 23 న ప్రారంభమై 28 న ముగిసింది. తీర్పు నేడు చెప్పారు.

1, 2, 3, 4, 7, 8 వ ముద్దాయిలకు పినల్ కోడ్ 302 సెక్షన్ ప్రకారము జడ్జీ ఉరిశిక్ష వేశాడు. 5, 6, 9 వ ముద్దాయిలకు అదే సెక్షన్ ప్రకారము ద్వీపాంతరవాస శిక్ష విధించారు; 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18 వ ముద్దాయిలకు 147 వ సెక్షన్ ప్రకారము ఒక ఏడాది కఠినశిక్ష వేశారు. ఒకటో రెండో ముద్దాయిలకున్ను 148 సెక్షన్ ప్రకారము రెండు సంవత్సరాలు కఠినశిక్ష పడినది. 3, 4, 7 వ ముద్దాయిలకుకూడా ద్వీపాంతర శిక్ష పడినది.

ముద్దాయిలందరితరఫున జి. వి. రాఘవయ్యగారును, జి. వి. చౌదరి, జె. వి. సుబ్బారావు, వి. జి. కృష్ణమూర్తి, డి. జి. కృష్ణమూర్తి, కె. నరసింహరావు గారలును వాదించారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా డి. యస్. చౌదరిగారు వాదించారు.

విశాఖజిల్లాలో చేనేత పరిశ్రమ

అక్కల కోటయ్య, కానిన బసవరాజు, రాపర్తి జగన్నాథరావుగార్లు యిలా తెలుపుకున్నారు:-విశాఖజిల్లా సంఘం వారు తయారుచేసిన లిస్టుప్రకారం ఆ జిల్లాలో 25 వేల మగ్గాలు లెక్క తేలినవి. యింకా నాలుగువేల మగ్గాలదాకా లెక్క తేలవచ్చు. కాని, ప్రభుత్వంవారు 16 వేల మగ్గాలు ఉన్నట్లు పరిగణించి, 1850 బేళ్ల నూలుకోటాను మాత్రమే నిర్ణయించారు. గత 8 నెలలనుంచీ సగటున 600 బేళ్ల కంటె ఎక్కువ ఇవ్వడంలేదు. యిందువల్ల పారిశ్రామికులలో నిరుద్యోగ సమస్య ఏర్పడి, కొందరు వలసపోయారు.

ఖద్దరు ఉత్పత్తి అధికం చేసేందుకు వీలున్న యీ జిల్లాలో ప్రభుత్వంవారి పక్షపాతనిషేధంవల్ల వడికేవారికి పత్తికరువై పోయింది.

ప్రభుత్వం, చేనేత బట్టల కంట్రోలు చేయను ఆలోచిస్తున్నట్లు పత్రికల వల్ల కొన్ని సెంటర్లలో వర్తకులు చేనేత బట్టలను కొనడం తగ్గించారు. దీనివల్ల తయారైన బట్ట విడుదల కాక దానికి గరలు తిన్నుకున్నవి. పారిశ్రామికులు చాలా బాధపడుతున్నారు. పైవిషయాలను ప్రభుత్వం గమనించి, కోటాలను హెచ్చించాలనీ, ఖరదపత్తి పై విధించిన నిషేధాన్ని తొలగించాలనీ, చేనేత బట్టల కంట్రోలు ఆలోచనను మానాలనీ విన్నవిస్తున్నాము.

"ఇది విప్లవయుగం ప్రజలందుకుసిద్ధపడాలి"

కాశ్మీరులో ఖాన్ అబ్దుల్ గఫూరు ఖానుగారి ఉపన్యాసం

సోపారు, ఆగస్టు 5: కాశ్మీర సంస్థానము సోపారులో జరిగిన కాశ్మీర జాతీయ ఖుహోద్గారాలో బ్రహ్మాండమైన జనసమావేశంలో ఖాను అబ్దుల్ గఫూరు ఖాను గారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు.

గత బుధవారం నాడు శ్రీనగరులో నడిబొడ్డున పెద్ద ఊరేగింపు జరిగినప్పుడు కొందరు అల్లరిజనులు ఊరేగింపులోని రాష్ట్రధ్వజాన్ని అవమానపరచారు. పోలీసువాండ్లు కూడా అక్కడనే ఉన్నారు. అట్టి అల్లరులు జరుగకుండా నివారించడం పోలీసువారి ధర్మమైయున్నది. కాని, అప్పుడు పోలీసువారు చూస్తూ ఊరుకున్నారు. రాష్ట్రధ్వజదుర్మార్గులు కాపాడుటకొరకే పోలీసువారు అక్కడ నిలువబడినట్లుగా నాకు కన్పించింది. ఆ నాడు ఆగస్టు 1 తేదీని అక్కడ ఊరేగింపు జరుగునని అదివరకే నిర్ణయింపబడెను. ఆ సందర్భములో అల్లరులు జరుగవచ్చునని సంస్థానాధికారులకు తెలియును. కాని, అట్టి అల్లరులు జరుగకుండా నివారించుటకు అధికారులు బందోబస్తులను చేయలేదు. కాశ్మీర సంస్థానాధిపతులు చాలా గొప్ప బ్యాయత వహించవలసినవారై యున్నారు. ఇటువంటి దుండగములు ప్రోత్సహింపబడకుండా శ్రద్ధవహించాలి.

రాష్ట్రధ్వజవారు చాలా దుర్మార్గముగా ప్రవర్తించారు. అది ఇస్లామీయమతధర్మ సంప్రదాయములకు పూర్తిగా విరుద్ధమైన చర్య. అట్టి దుశ్చర్యలవల్ల వారు ఇస్లాం మతమునకు చేయగల మేలు ఏమిన్నీ లేదు.

సరిహద్దురాష్ట్రీయులకు అనేకపర్యాయములు యితర ప్రాంతాలవారు వచ్చి సభలుచేసి ఉపన్యాసములిస్తూ ఉండేవారు. వారు చెప్పేవిషయాలు ఖుదైఖిదుద్గారులకు సహింపరానివిగా ఉండేవి. కాని, అట్టిసభలలో అల్లరులు చేయరాదని నేను నా ఖుదైఖిదుద్గారులను హెచ్చరించి చెప్పుతూఉండేవాడిని. అట్టి సభలు ప్రశాంతంగా జరిగేటట్లుమీరే శ్రద్ధ వహించవలెనని కూడా వారిని హెచ్చరించాను. మనకు ఎటువంటి అభిప్రాయ స్వాతంత్ర్యం ఉన్నదో యితరులకుకూడా అటువంటి స్వాతంత్ర్యమే ఉన్నది. ఇది ప్రజాస్వామ్య ధర్మము. అదిన్నిగాక బయటి రాష్ట్రాలనుంచి వచ్చేవారు మనకు అతిథులు కనుక వారు మనలను ఎంతనిందించినప్పటికీ, వారినిగౌరవించి సత్కరించాలి.

కాశ్మీరజాతీయ మహాసభ షేఖ్ అబ్దుల్లాగారి నాయకత్వమున ఇటీవల చాలా గొప్ప ఉన్నతజయమును పొందినది. 20 సం॥ క్రిందట నేను కాశ్మీరుకు వచ్చినప్పుడు నేను చూచిన పరిస్థితులకూ, నేటి పరిస్థితులకూ చాలా వ్యత్యాసం ఉంది. అప్పుడు కాశ్మీరవాసులు ధైర్యంగా తమ అభిప్రాయములను వెల్లడించలేక భయపడుతూ ఉండేవారు. నేడు ధైర్యంగా తలయెత్తుకొని తిరుగుచున్నారు. ఇదంతా షేఖ్ అబ్దుల్లాగారి నాయకత్వ ప్రభావం. అధోగతిపాలై నిస్పృహజెందుచున్న జనుల హృదయాలలో ఆయన తిరిగి ధైర్యోత్సాహములను ప్రజ్వలింపజేశాడు. ఆయనకు విశ్వాసపాత్రులై మీరందరూ పనిచెయ్యాలి. భగవంతునిదృష్టిలో విశ్వాసద్రోహమునకు మించిన మహాపాతక మింకొకటిలేదు, అవిశ్వాసమునకు భగవంతుడు తీవ్రమైన శిక్ష విధిస్తాడు.

ప్రపంచమంతా అతిక్రమంగా మారిపోతుంది. అమెరికా ఇంగ్లండులు రష్యాతో ఏకకు కావడం చాలా చిత్రం. నేటికిన్ని వారిలో వారికి అపోహలు అనుమానాలుపరస్పరంగా ఉన్నాయి. రష్యాలో కార్మిక కర్షకరాజ్యం నెలసియున్నది. అమెరికా ఇంగ్లండులు ధనికవర్గముతో కూడా సామ్రాజ్యాహంకార రాజ్యాలు- అమెరికా ఇంగ్లండులకు రష్యాకంటె హిట్లరు ఎక్కువ ప్రమాదకరమైనవాడు కాడు.

భగవంతుడు యీమధ్యసంగ్రామమును ప్రపంచముయొక్క మేలుకొరకే, సంఘటింపజేసెనని నా నమ్మకము. ఈసంగ్రామమువల్ల పరరాజ్య ఖండనముచేయుచున్న పెద్దరాజ్యాల బలమును భగవంతుడు తగ్గించాడు. పీడితరాజ్యాల బానిసత్వపు సంకెళ్లను చేదిస్తున్నారు.

మన విప్లవపోక మహాప్రపంచ విప్లవయుగములో నున్నాము. ఈ విప్లవమునకు సిద్ధపడుటకై ప్రజలందరున్ను కృషి చెయ్యాలి. ఆ విధముగా ప్రజలు ఆయత్తపడనియెడల ప్రవాహములో బడి కొట్టుకొని పోయినట్లుగా విప్లవవాహినికి నిలువలేని వారందరూ కొట్టుకొని పోతారు. మెలకువతో దాని మేలును పొందగలవారే బాగుపడతారు.

'దైవభీతితో మెలగండి'

ఆంధ్ర న్యాయకళాశాల ప్రారంభము

లక్కరాజు సుబ్బారావుగారి హితబోధ

బందరు, ఆగస్టు 4: నేడిచట ఆంధ్ర యూనివర్సిటికి లా కాలేజి ప్రారంభసమయమున విశ్వవిద్యాలయ ప్రకృతపు వైస్ చాన్సెలర్ లక్కరాజు సుబ్బరావుగారు న్యాయమూర్తి పి. వి. రాజమన్నారుగారిని న్యాయకళాశాల ప్రారంభోత్సవము చేయవలసిరమని 1927 నుంచి కళాశాల స్థాపనకై జరుగుచూవచ్చిన కృషిని, అంగుళాలను యితరులుగుండు జరిగినకృషిని వివరించారు. ఉద్దేశించిన 18 సంవత్సరాలకు యిపుడు కాలేజి ఏర్పాటైనది. తొందరపడి ఏర్పాటు చేశారనకోకూడదు. అసలు కాలేజి ఎందుకని కొందరు ప్రశ్నిస్తున్నారు. న్యాయశాస్త్రాభ్యాసం విద్యార్థులు చేస్తూనేఉన్నారు. ఈ విశ్వవిద్యాలయం న్యాయకళాశాలను పెట్టినా పెట్టకపోయినా అదేమీ ఆగటంలేదు. తెలుగు విద్యార్థులు పునా, బెజ్గాం, కాశీ, లక్నవు ఊరున్నుస్థలాలకు పోయి న్యాయవాదులుగా తయారవుతూనే ఉన్నారని లక్కరాజు సుబ్బరావుగారు చెప్పారు.

ఉపన్యాసక్రమంలో సుబ్బారావుగారు న్యాయవిద్యాప్రాధాన్యమును వివరిస్తూ బొంబాయి విశ్వవిద్యాలయ ప్రాంతంలో ఏకన్యాయ కళాశాలలున్నవి. ఆగ్రాయూనివర్సిటి కళాశాలలో ఇతర శాఖలవలెనే న్యాయ విద్యాశాఖ కూడా ఏర్పాటుచేశారు. ఆంధ్ర యూనివర్సిటి ప్రాంతంలో ఒక్కకాలేజి ఉండటం అధికమనిపించకోరు అన్నారు.

వ్యక్తులస్వేచ్ఛలు, హక్కు భుక్తాలు, విధి బాధ్యతలు, ఆస్తిపాస్తులు ఉన్నంతవరకు న్యాయవిద్యాభ్యాసం తప్పదు. అంటే ఆవిద్యబోధించే న్యాయకళాశాలలు తప్పవు; ఇంతకన్న చెప్పవలసినది లేదు. ఉపసంఘమువారు మంచి అధ్యాపకవర్గము ఏర్పరచారు. రిజిస్ట్రార్ కె. వి. గోపాలస్వామిగారు ఇక్కడి ఏర్పాట్లన్నీ చేయించారు. బందరు పౌరులన్నూ, కె. వి. రమణయ్యనాయుడుగారున్నూ మాకు చాలా సాయంచేశారు. మనుష్యమాత్రులకు జంకక దైవభీతితో విధి ధర్మాలు ఆచరించ వలసినదన్న శ్రీ రాజమన్నారుగారి సలహాను విద్యార్థులు సాటిస్తే యీ కాలేజీ ప్రారంభోత్సవము వమ్ముకాదు. అని శ్రీ సుబ్బరావుగారుహితబోధచేశారు.

మదరాసు రేడియో

ఆగస్టు 9 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: మ॥ 2-10 ఆర్. వి. సుబ్బన్న (పిడేలు) మ॥ 1-0; సా॥ 5-30 యస్. ఆర్. పద్మం. మ॥ 2-30: రా॥ 10-0 ఏ. పైద్యలింగదేశికర్ సా॥ 6-50; రా॥ 8-20 మదరాసుయువై బెడ్ ఆర్కెస్ట్రా. సా॥ 7-15 యస్. కే. వేద. రా॥ 8-0 నక్షత్రకనిపెల్లి (బల్లారి టి. రాఘవ సి. పద్మావతిదేవి పాల్గొన్న తెలుగు నాటిక. విద్యుచ్ఛక్తి ఓకార్డు.)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 భావిభారత సౌభాగ్యము - పరిశ్రమల విస్తృతి - (తెలుగులో శ్రీ పి. శ్రీరామన్ ప్రసంగం. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. పి. అళగరత్నమ్మాళ్ (గోటువాద్యం) సా॥6-0 కే. సి. వకీరిస్వామి. సా॥ 6-40 యం. యస్. గణేశపిళ్లై (పిడేలు) రా॥ 8-0 టి. ఆర్. నవనీతం (మురళి) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 7:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిద్దంగులు) గ్రాత్తరకం మెషిన్‌పవ్వు డిలా ఆఫీసువెం 77-0-0. 77-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 163-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-4-9 కొబ్బరికాయలు (పిలోసరకం) 1100-కి 130-0-0 150-0-0; రెండోరకం కొరడాపేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంటి 195-0-0 రక్కెర: కాన్పూరు 52-6-1 53 0-4

మద్రాసులోహవుమార్కెటు

ఇనుము కమ్మీలు 1" పౌను 1 కి 0-6-0 2" నుంచి 3" 0-5-6 3½ నుంచి 6" 0-5-0 ఆకుమడొల్లు మరకలు రిలింగు 1 కి 0-14-0 నుంచి రూ 1. గొలుసులు సంపులు 1¼" 1½" రూ 8 నుంచి 12-0-0 రూపాయలు పిడిపలకలు ½" రూ 2. ¾" రూ 2-8-0 యం. యస్. ఎక్సుదరపు పట్టలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. ఆర్డిన్ పట్టలు హండ్రెడ్‌వెయిట్ 1 కి రూ 17-8-0 యం. యస్. రౌండు రేకులు హండ్రెడ్‌వెయిట్ 1 కి ¾" రూ 22-8-0 ¾" రూ 20 ¼" పైగా రూ 17-8-0 గాల్వనైజ్ రేకులు 26 బి.డబ్ల్యూ జి.(హండ్రెడ్‌వెయిట్ 1కి) రూ 24-8-0 24 బి. డబ్ల్యూ. జి రూ 23-8-0 22 బి. డబ్ల్యూ. జి. రూ 23-8-0 మలాయిరేగెలు 16 బి. డబ్ల్యూ. జి. (పౌను 1-కి) రూ 6-6 8 బి. డబ్ల్యూ. జి. 0 5 6 యం. యస్. అడ్డ గడియలు చదలు పౌ 1 కి ¼" రూ 1 ½" పైగా 0-6-0 నుంచి 0-12-0 ఇత్తడి గుండ్రపిడిపట్టీలు పౌను 1 కి ¼" నుంచి ½" రూ 2 8-0 ½" పైగా రూ 2-8-0 రాగి గుండ్రపిడిపట్టీలు పౌను 1-కి ¼" నుంచి ½" రూ 2½" పైగా రూ 2-0-0.**

జూపిటర్ "ఒక పవిత్రమైన బాధ్యత"

డాక్టర్ అలగప్పచెట్టియార్‌గారి అభయము



డా॥ అలగప్పచెట్టియారుగారు

"ఇతరులకు కాకుండా కాక, దేశప్రజల సామూదాయక సౌభాగ్యమును పెంపొందించుచు, మనము ధనము సంపాదించి లాభమొంద వీలగునని భావించుట, మనయెడలను, మన సంఘము యెడలను, భారతీయులమగు, వ్యాపారసంఘ సభ్యులముగాను మనకు ధర్మమైయున్నది" అని జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ మేనేజుమెంటును క్రొత్త ధైర్యముగా తాను స్వీకరించిన సందర్భమున, సుప్రసిద్ధ పారిశ్రామిక వేత్తయును, దక్షిణ యిండియాలో గొప్ప ధర్మాత్ములును అగు డాక్టర్ ఆర్. యం. అలగప్ప చెట్టియార్ గారు, ఎం. ఎ., బిహెచ్. ఎల్ ఎల్. డి., డి. లిట్, బార్-ఎట్-లా, జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ తాలూకు సభ్యులు, కార్యాలయోద్యోగులు, యేజంట్లు, ఫీల్డువర్కర్లు కూడిన సమావేశమున బొంబాయిలో యిటీవల తెలిపియున్నారు. లోగడ ధైర్యకాపదవినుండి విరమించుచున్న శ్రీ జే. సి. తక్కర్‌గారు అధ్యక్షత వహించిరి.

కంపెనీ జనరల్ మేనేజరు, శ్రీ యి. ఎస్. జోయెల్‌గారు, డాక్టర్ చెట్టియార్‌గారికి స్వాగత మొసంగుచూ, ఇండియాలో గొప్ప కాంపోజిట్ యిన్సూరెన్సు ఆఫీసులలో జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ రెండవస్థాన మాక్రమించుననియు డాక్టర్ చెట్టియార్ యంతటి గొప్ప పారిశ్రామిక వేత్త కంపెనీ పరిపాలనము చేబట్టుట, కంపెనికి విశేష భద్రతాసూచకమనియు నుడివిరి. డాక్టర్ చెట్టియార్ గారు, ఆర్థిక శాస్త్ర విషయములలో ప్రవీణులుగా పేరొందియున్నారనియు, విద్యాభివృద్ధికిని, తదితర ధర్మములకును వారిచ్చిన దానములు, అసంఖ్యాకమనియు, అదియే వారి సుగుణపుంజముల అంతర్యమును వెల్లడించుటకు చాలుననియు చెప్పిరి. కంపెనీ అభివృద్ధికి శ్రీ తక్కర్ గారు చూపిన శ్రద్ధ మిక్కిలి గణనీయమని వక్కాణించిరి.

గొప్ప మేధావి

శ్రీ తక్కర్‌గారు డాక్టరు చెట్టియార్ గారిని పరిచయముగావించుచు, చెట్టియార్ గారు గొప్ప మేధావియనియు, అనేక దాన ధర్మములు చేసినవారనియు, సామాన్య మానవులిగా వారు దేశమంతటను గౌరవప్రపత్తులు చూరగొనిరనియు తెలిపిరి. తన హయాములో కంపెనీకేరు ఎంత వున్నతస్థానములో వుండవలెనో అంతే వున్నతస్థానములో వుంచితిననియు పలికిరి.

"పవిత్రమైన బాధ్యత"

డాక్టర్ చెట్టియార్ గారు కరతాళముల మధ్య లేచి మాట్లాడుచు, సభ్యుల హృదయపూర్వకమైన స్వాగతమునకు తన కృతజ్ఞతను ఆనందమును వెల్లడించిరి. ఇండియాలోని గొప్ప యిన్సూరెన్సు కంపెనీలలో జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ ఒకటి యనిరుడివిరి. "నా హస్తగతము చేయబడుచున్న యీపవిత్రబాధ్యతను గ్రహించి, నా కుచితమని తోచిన విధముగా, కంపెనీ అసంఖ్యాకులను షేరు హోల్డర్ల యొక్కయు, పాలిసీ హోల్డర్లయొక్కయు శ్రేయస్సుకొరకున్ను, మొత్తము దేశసౌభాగ్యముకొరకున్ను, సేవ చేసెదను.

వ్యక్తులు మిగిల్చిన ధనసమస్తాల్ల సమష్టి మొత్తములే ప్రతిజాతియొక్క నిలవ ధన మొత్తములు. ఈ గొప్ప సమస్తుల్లు, తలిదండ్రులయొక్కయు, ప్రజలయొక్కయు, గార్డియనులయొక్కయు, తీవ్రత్యాగముమీద చేయబడినవి. ఈ ఆస్తులు అనుభవింపదగిన హక్కుదారులు భావి సంతతివారు. అందువల్ల భావిసంతతివారికొరకు యీ నిధులను జాగ్రత్తగా నిర్వహింపవలసిన బాధ్యత ప్రముఖత్వముపైనను, సంఘముపైనను కలదు. నేను చేపట్టిన యీ కార్యమునందు, కంపెనీ ఫీల్డు వర్కర్ల యొక్కయు, కార్యాలయోద్యోగుల యొక్కయు మనఃపూర్వకమైన సహకారము లభింపగలదని గాఢముగా విశ్వసించుచున్నాను.

దూరదృష్టి

"ఒక్క ప్రపంచము" అను గ్రంథములో వెండెల్ విల్కీగారు చెప్పినట్లు "ప్రపంచము సంక్లిష్టమైనది" ప్రపంచములో యేమూలకాంచెను పుకారుపుట్టినప్పటికిని, లేదా ఫలానా మంత్రివర్గపు తత్వము మారినను, నీవ పెట్టుబడిదారుల అదృష్టమునకు అగాధములిపెట్టుగా పరిణమిస్తుంది. ముఖ్యముగా ఆ కారణముల్లగూడ, మన తప్పిదము లేకుండ దైవికంగా కంపెనీకి యేర్పడే దురదృష్ట పరిస్థితుల నుండి యెప్పుడూ రక్షణ సాధనముగా నుపకరించుటకు తగిన యేర్పాట్లు గావించుట, కంపెనీ పాలకవర్గము వారి కర్తవ్యమైయున్నది.

అభయము

"ఎక్కువ అభివృద్ధిగాంచుచున్న యీ కంపెనీ రూపేణ నాకు యీ ఆస్తిని సంరక్షింపజేసినందులకు మీకు కృతజ్ఞుడనైయున్నాను. ఈ కంపెనీ స్థాపకులైన కీ॥ శే॥ లాలీజీ నారాణ్‌జీగారికిగూడ కృతజ్ఞుడను నెరవేర నిలిచియున్న ఈ మహాపురుషుని ఆశయములు నాబీతికాలములో సఫలము కావలసని పుపన్యాసకులలో నొకరు చెప్పియున్నారు. ఈ కంపెనీద్వారా ఆ దివ్యపురుషుని మహదాశయములు నెరవేర్చుభాగ్యము నాకు కలుగుగాక యని నేను మనఃపూర్వకముగా గోరుచున్నాను.

"నాచేతుల్లో పెట్టబడిన యీమహాకార్యమును నిర్వహించుటకు సర్వశక్తుల నిరంతరము పాటుబడెదననియు యెవరి మనసుకు కష్టము కలిగించువల్లును, యెవరి శ్రేయస్సుకు భంగకర మగునట్లును నే నేమియును చేయననియు మీకు నిశ్చయముగా తెలుపుగలను. కంపెనీ హృదయముతో నే నీ కార్యమునకు పూనుకొనుచున్నాను. అనతికాలములోనే మనము తిరిగి కలిసికొని "యీ పని సలక్షణముగా జరిగినది" అని నెమ్మదిగా నిశ్చయించుచున్నాను.

ఘనసారవందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల శగలు, మూత్రపుమంట, స్త్రీల కనుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు దండిని అత్తరునకూ పెట్టుడు 2-8. పోస్టేజి 0-10-0. ఏ. కే. ఏండ్ కంపెనీ, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఈశ్వరుస్ "గనోక్వెల్"

అన్నిసెగలనుఅద్భుతముగతగ్గించును (అన్నిమందులపావులలో)

ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 6

న్యూయార్కు దూది: అక్టోబరు 22.83 22.82 డిసెంబరు 22.84 / 22.84 జనవరి 22.78 / 22.78 మార్చి 22.83 / 22.83 మే 22.79/ 22.80 జూలై 22.54/22.54 అక్టోబరు 21.87/ 21.88 డిసెంబరు 21.87 / 21.88.

జనవరి	—	—
మిడ్లింగ్ హూపరు		23.22
అక్టోబరు (గరిష్టధర)		22.87
(కనిష్టధర)		22.81

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభపు ధర	22.84
నేటి ముగింపు ధర	22.87

ఉచితము

మీ విరామకాలంలో పెట్టుబడి యేమీ లేకుండా నెలకు రు. 200/- నుండి రు. 600 వరకు సంపాదించుకోవచ్చును. కష్టంలేదు, సహాయం లేదు. వేనకు వేలమంది బాగుపడుతున్నారు. న్యూగోల్డు 4 జతల ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒక ఉంగరం, లాకెటుతో ఒకగొలుసు, ఒకజత నెలిపోసులు రాంపిల్సు కలిగిన ఒకపెట్టెకు బ్రాయంకి. పవిత్రమైన క్యాటలాగు, పూర్తివివరాలు వుచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

A. N. G. COMPANY
P. B. 61 (A.P.M.) Lahore 2(2-150)

విజయసిందూరము

విజిష్టము

స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.

తులము రు. 4-0-0.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్ ఆఫీసు: ఏలూరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T. Madras.